# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.


'బహుధాన్య' ఉగాది శుభాకాంక్షలు



BEST WISHES FOR THE YEAR 'BAHUDHANYA'


Bulk Rate
US Postage

Address Correction Requested

MARCH 1998

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**TEL: (732) 205-1515; FAX: (732) 205-1516**

email: absil@aol.com

**On other days by appointment only**

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***




1096/997

## FROM THE PRESIDENT....

అధ్యక్షురాలి తొలిపలుకు....

నమస్తే! త్రైరాష్ట్రములలోనున్న తెలుగువారందరికీ తెలుగు కళాసమితి తరఫున ఉగాది శుభాకాంక్షలు. స్వల్పవ్యవధిలో మేము ఫిబ్రవరి 22న నిర్వహించిన "New Telugus Meet" చాల తృప్తికరంగా జరిగింది. 55 మందికి పైగా యువతరం కదలి వచ్చారు. వారిలోని ఉత్సాహం, ఉత్తేజం చూచిన వారందరి మనసులలో ఉల్లాసాన్ని నింపింది. అందరూ "అంత్యాక్షరి" రూపంగా ఆటలాడి, పాటలు పాడి వినిపించారు. "మరో కలయిక ఎప్పుడని" కొంతమంది అడుగుతున్నారు కూడాను.

తె.క.స. ఉగాది పండుగను ఏప్రిలు 4వ తేదీన వేడుకగా జరుపనున్నది. తెలుగు వారందరూ సకుటుంబంగా విచ్చేసి పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నాము. మీ ప్రతినిధిగా మీమీది నమ్మకంతో మేము కార్యవర్గం నిర్వహణ చేపట్టినందులకు తొలుదొల్తగా మేము తీర్చి దిద్దిన ఉగాది కార్యక్రమమునకు మీరందరూ రాగలరని ఆశిస్తున్నాము.

ప్రజలందరికీ ఉపయోగపడేలా శ్రమించి చేసిన ఏ సత్కార్యమైనా యజ్ఞంతో సమానమంటారు. కానీ పదిమందీ కలిస్తేనే పండుగవుతుంది. యజ్ఞం మేము చేస్తాము–పండుగ మీరు జరుపుకోండి.

ఈ సంవత్సరం ఉగాది వేడుకలకు టిక్కట్లు ముందుగానే అమ్ముతున్నాము. వీలయినంత వరకు మీరందరూ టిక్కట్లు ముందుగానే కొనివుంచితే భోజన సదుపాయాలకు లెక్క తెలుస్తుంది. అనుకున్న కాల ప్రమాణంలో కార్యక్రమం జరుగవలెనంటే ప్రేక్షకులందరు తగు కాలమునకు ముందుగా వచ్చి సహకరించవలసినదిగా అభ్యర్థిస్తున్నాము. ఆంధ్ర మాతలకు మరో విన్నపం. ఇది మొదలు అన్నపూర్ణలందరూ సంవత్సరంలో కేవలం ఒక కార్యక్రమమునకు మాత్రం వంటలు చేసి శ్రమదానం చేయవలెనని మా నూతన కార్యవర్గం నిర్ణయించింది. ఒక పెద్ద ట్రే నిండుగా భక్ష్యములు తెచ్చిన వారికి ఉచిత ప్రవేశము కలుగజేస్తున్నాము. మనసున్న తల్లులెవరన్నా సాయపడదలచిన, మాకు తెలియచేయగలరని కోరుతున్నాము.

రానున్న కార్యక్రమములందరికీ నచ్చేలా వుండాలని 'అభిప్రాయ వేదిక' ను ప్రారంభిస్తున్నాము. మీ మనసులలోని భావాలను వ్యక్తంచేసి సాయపడగలరు.

ఆగస్టు 2న పిక్‌నిక్ ఏర్పాట్లు చేస్తున్నాం. వివరాలు వచ్చే సంచికలో! బహుధాన్య సంవత్సరంలో తె.క.స. బహుజన రంజకంగా–బహుముఖంగా–బహుళంగా వ్యాప్తమై విరాజిల్లుతుందని ఆశిద్దాము. మరి మీరందరూ ఏప్రిలు 4న వస్తున్నారుగా! "రారండి–రావలెనండి. పిల్లలు, పెద్దలు రావాలండి– ఆటలు–పాటలు– నాటికలు– వేడుకలు తిలకించండి– ఉగాది పండుగ మనదండి– అందరి కలయిక కావాలండి"

జననీ కృష్ణ
అధ్యక్షురాలు, తె.క.స.

---

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**PROUDLY PRESENTS**
**BAHUDHANYA UGADI CELEBRATIONS**
**ON SATURDAY, APRIL 4, 1998 AT 5:00 PM**
**NEW BRUNSWICK HIGH SCHOOL, 1125 LIVINGSTON AVE.,**
**NEW BRUNSWICK, NJ**

Registration and dinner: Member - $8; Non-member - $10;
Senior Parents/Children - $5; Children under 5 free.
5:00 - 6:30 PM Ugadi Feast
6:30 - 9:30 PM - Cultural Program
Classical and folk dances; Mimicry; Hypnotism
Vocal and instrumental music
Drama: full length comedy "KALAHAALA KAAPURAM" ..don't miss!!
(Cast: Chitti Sarma, Shanthi Kumar, Manju Bhargava)

For advance purchase of tickets and information:
K. Srinivasa Rao (718-347-9070); Janani Krishna (732-957-0404)
Seetha Avatapalli (609-275-2802); Sarma Chitti (732-777-1303)
Murali Kolli (914-357-1196); Rao Potharlanka (973-927-5605)
Rama K. Narra (732-828-8268); Shanthi Kumar Chilimula (732-389-3008)

DIRECTIONS:

1. From NJ turnpike: exit 9 to Rt. 18 north to Rt 1 south ... see #3
2. From Garden State Parkway South: exit 130 to Rt. 1 S ... see #3
3. On Rt. 1 S, after the light at Rt 130, take exit for Rt. 26 N (Livingston Ave) .. see #5
4. On Rt 1N, after Cozzens lane light in North Brunswick, take exit for Rt. 26 N .. see #5
5. On Rt. 26 N, after three lights, the school is on the left. Park behind the school.

# తెలుగు జ్యోతి


************************************

సంపుటి: 15 మార్చి 1998 సంచిక: 3

************************************



**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net

**Committees**

*Annual Events*
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
dsr@vnet.ibm.com

*Membership Services*
Mr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

*Special Programs*
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802

*Youth Affairs:*
Dr. Prem Nandivada
(732) 536-6375

================

***Advisor:***
Mr. Venkaiah Dama
P:(718) 762-7173
F: (718) 359-7384

***Year 2001 Coordinator***
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874



**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (973) 334-4586
F: (973) 334-9086
murtypbhavaraju
@worldnet.att.net



***Telugu Jyothi Committee:***
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.


## మామాట

కొత్త తెలుగు కళా సమితి కార్యవర్గము తరచు కలుసుకుంటూ, e-mail ద్వారా విషయాలను చర్చించుకుంటూ ఉగాది కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 8న కొత్త తెలుగు వాళ్ళని ఆహ్వానించారు తెలుగు కళా సమితి గురించి తెలుపడానికి. అదేరోజున సాహితీ సమూహంలాగా, నాటకం, పాటలలో ఆసక్తి ఉన్నవారు కలిశారు. ఈ విధంగా ఎంతో ఉత్సాహంగా పనులు జరుగుతోంటే వచ్చే రెండు సంవత్సరాలలో తెలుగు కళా సమితి తప్పక ఎంతో పురోగమిస్తుంది.

ఫిబ్రవరి 'మామాట'లో తెలుగు కళా సమితి చేయవలసిన కార్యక్రమాల గురించి నేను వ్రాసిన ఆలోచనలు, ప్రశ్నలు చదివే వుంటారు. సభ్యులుగా తెలుగు జ్యోతి ద్వారా మీ ఉద్దేశాలను తెలియ పరచండి.

కొందరు తమ రచనలను టైపు చేసి పంపుతూన్నందుకు మా కృతజ్ఞత. 0.5" చుట్టూ మార్జిన్‌తో, పూర్తి పేజిగాని, రెండు 3.5" కాలమ్స్‌గాని పంపండి. 5"–6"కాలమ్స్ పంపితే చోటు వృధా అవుతుంది. ఫొటోలు, బొమ్మలు, పద్యాలు, గేయాలు, వార్తలు, విశేషాలు, ఏవి పంపినా ఈ కొలతలని పాటించి పంపించండి.

కొత్త తెలుగు జ్యోతి కమిటీ సభ్యుల పేర్లు ఈ పేజీలోనే ఉన్నాయి. వీరి బాధ్యతలు కూర్పు, టైప్ సెట్టింగ్, తపాలా రవాణా, ప్రకటనల, వార్తల, విశేషాల సేకరణ, మొదలైనవి. మనకు ముఖ్యంగా తెలుగు టైప్‌సెట్టింగ్‌కు సహాయం కావాలి (ఇది నా పాత పాటే!). చేయగలిగినవాళ్ళు ముందుకు రండి.

...భావరాజు మూర్తి


ADDRESS CHANGED? See PAGE 18.


విషయసూచిక


TFAS News and Future Events.................................... 3
మామాట.................................................................... 4
ఉత్తరాలు.... రాధిక శాస్త్రి............................................... 5
బహుధాన్య..... సుప్రభ................................................... 5
మెఱుపులు..... వేమూరి వేంకటరామనాధం......................... 7
చూసారా నా పేరు..... గవరసాన సత్యనారాయణ..................... 8
అమెరికాలో తెలుగు భాష.... కిడాంబి రఘునాథ్...................... 10
Counting in Telugu..... V.Vemuri.................................. 11
ఆశుకవితా విలాసం..... దూసి ధర్మారావు.............................. 15
శ్రీముత్తుస్వామి దీక్షితులు..... ద్వారం లక్ష్మి............................. 19
మధుర స్మృతులు..... రాజ్యలక్ష్మి రంగారావు.......................... 20
Arudra poems..... P.V.G. .............................................. 21
దొంగ బతుకు..... సింహప్రసాద్............................................ 28
సాహితీవేత్తల చతురోక్తులు..... శంకరమంచి శ్యాంప్రసాద్............ 29
Yaksha ..... Sai Sivanand Tunuguntla............................ 30
మధుమాసం..... సుప్రభ................................................... 30
కబీరు సూక్తులు..... విద్వాన్ తెన్నేటి..................................... 31
మెహెరుని అందం..... మంత్రవాది శ్రీరామూర్తి............................ 31
బఫే ..... మధు చక్రవర్తి ................................................... 32
రైలుబండికోసం.....మాధవ్ ................................................ 34
Seven things..... P.S. RAO............................................ 37
Matrimonials.................................................................. 37



**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

**********************************************



The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.


**********************************************


We acknowledge with thanks Mr. Datla Narayanamurthy Raju, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

ఉత్త'రాలు'

శ్రీ రఘునాథ్‌గారికి,

జనవరి 98 డివైన్ అజెండా పై కొన్ని అభిప్రాయాలు –

2. టిటిడి వారు లడ్డుధర ఎక్కువైనట్లు శ్రీ ప్రసాద్‌గారు హైదరాబాదులేఖలో ఒకసారి వ్రాశారు. ధర ఎక్కవయిందంటే సప్లై షార్టేజ్ అనేనా అర్థం. బేసిక్ ఎకనామిక్సు అది. టిటిడి లడ్డుల ఉత్పత్తి మెకానికల్ మీన్సు తో ఎక్కువచేసి డిమాండ్ సాటిస్పై చేయడంలో ఆక్షేపణ ఏముంది? బ్లాస్ఫెమీ అనే టంత దోషకారణం అసలే కన్పించదు.

3. సినిమాథియేటర్లు, సినిమా ప్రొడ్యూసర్లు దేముళ్ళ పేర్లు పెట్టుకోవడంలో తప్పేమీలేదు. వారుచూపించే సినిమాలు మనకు సరిపడవని తోస్తే, వాటిని చూడడం మానేస్తే సరి! ప్రజలు చూడక ఆ సినిమాలు ఎక్కువరోజులు ఆడకపోతే క్రమంగా ప్రొడ్యూసర్లు గుర్తిస్తారు మన టేస్టు. పొరపాటు అటువంటి సినిమాలు చూడడంలోనేగాని, తీయడంలో కాదేమో!

4. పోతే వేంకటేశ్వర వైన్ షాప్ అనో శ్రీరామా స్లాటర్‌హౌస్ అనే పేర్లు పెట్టుకోవడంలో దోషమేమీలేదు. తమకు నచ్చిన పేరు పెట్టుకునే ఫ్రీడమ్ మనదేశంలో ఇంకా ఉందనే ఆశిద్దాం. ఆ పేర్లతో ప్రజలు షాప్‌ని రెఫర్ చేస్తున్నప్పుడు భగవన్నామస్మరణ చేస్తున్నట్లు (ఇన్‌డైరెక్టుగా అయినాసరే) భావించవచ్చుగదా! 'పగనైనా, వగనైనా.....' అన్నారు పెద్దలు.

5. దేవునిపై భక్తి, నమ్మకాలు, విశ్వాసం లేనివారు నాగేశ్వర, సత్యనారాయణవంటి దేవుళ్ళ పేర్లు ఉంచుకోవడానికి వల్లకాదనడం అన్నిటికైనా చిత్రమైన నింద. పిల్లలకు పేర్లు వారు పుట్టినప్పుడు తల్లిదండ్రులు ఇస్తారు. తమకు తాముగా పేర్లు బాల్యంలో పెట్టుకోరు. పెద్దయినపుడు కొందరు మార్చుకున్నా పేరుపెట్టిన తల్లిదండ్రులు నాస్తికులు కానక్కరలేదు కదా. పిల్లలు పెరిగి పెద్దయినతర్వాత, దేవుని అస్తిత్వాన్ని నమ్మకపోయినా, ఆ పేర్లతో సంఘంలో వ్యవహరించడానికి వారికి లేని అభ్యంతరం ఇతరులకెందుకు?

7. త్యాగయ్య, అన్నమయ్యలు దైవాంశసంభూతులు. భక్తాగ్రగణ్యులు. వారి రచనలనుగానంచేసి మనకందుబాటులో ఉండేలా టేపులను మార్కెట్టులోకి రావడం మంచిదే. అవి కొని, విని ఆనందించేవారిలో భక్తిభావం పెరగడానికి అవకాశం ఏర్పడుతుంది. కచేరీలకు వందలరూపాయలు ఖర్చుపెట్టి విని ఆనందించే అవకాశంలేనివారికి టేప్స్ చక్కని అవకాశం. ఆ టేప్స్ డిమాండ్ పెరిగి ఆ ప్రొడ్యూసర్లు డబ్బులు చేసుకోవడం అనుచితంకాదు. పోతే మా స్నేహితురాలొక తెలుగునవల తెచ్చియిచ్చింది నాకు. మనదేశం వెళ్ళనప్పుడు అన్నమయ్యపాటలటేప్స్‌తో కలిపి ఈ నవలలు అమ్మారుట! బై టూ, గెట్ ఒన్ ఫ్రీ!. తనకు తెలుగురాదని నాకిచ్చిందా నవల. ఇటువంటి టాక్టిక్స్ డబ్బు చేసుకోవడానికని వేరే చెప్పనవసరంలేదేమో!

8.నాస్తికులు మనదేవాలయాలలోనికి వెళ్ళరాదని అనడం సబబుకాదు. వారు ఆలయ ఆచారాలకు భంగకరమైన విధంగా ప్రవర్తిస్తే తప్పు! అప్పుడు ఎవరినైనా దండించవలసివుంటుంది. నాస్తికులు బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ లో సభ్యులుగా ఉండరాదనడం సమంజసం కాదు. అందులో సభ్యులు వారి ఉద్యోగధర్మాలకు సక్రమంగా నిర్వర్తించినపుడు వారి వ్యక్తిగత నమ్మకాలతో, అభిప్రాయాలతో ప్రమేయంలేదు.

9. దేవాలయ ఆదాయం వైదిక మత ప్రచారాలకే పరిమితం కానక్కరలేదు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆరోగ్య, విద్యా, ప్రయాణసౌకర్యార్థం ఖర్చుచేయడం కేవలం సత్కార్యమే కాదు – దేవాలయ ఆదాయం మున్ముందు పెరిగే అవకాశం ఉంది ఇన్‌డైరెక్టుగా. మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని దేవాలయ సంస్థ అధికారులు కొంతలో కొంతైనా ప్రాక్టీసు చేస్తున్నందుకు సంతోషించాలి మనం – కేవలం ఉపన్యాసాలివ్వడంతో ఆపకుండా.

చివరిగా కఠోపనిషత్తు నుండి  
ఉత్తిష్ఠత జాగ్రత  
ప్రాప్య వరాన్ని బోధత!  
క్షురస్య ధారా నిశితా దురత్యయా  
దుర్గం పథస్తత్కవయో వదంతి||

"Arise, awake, having reached the great (real guru) learn (realise that atman). That path is difficult to cross and hard to tread like the sharp edge of a razor - thus the wise say" (Kathopanishat, Triteeya valli, section III, mantram #14)

'సమోదతే మోదనీయం హి లబ్ధ్వా!'  
- Having attained the blissful atman, he becomes happy (Dwiteeya valli, mantram #13)

**- Radhika Sastry**  
Princeton Junction, NJ

---

## 'బహుధాన్య'

బహుమతులతో వచ్చె  
'బహుధాన్య' చూడు  
మహిని చూపుచు తాను  
మహిమలను నేడు  
చిగురించి వృక్షాలు  
చిరునవ్వు లొలుక  
విరితోట పుష్పాలు  
వన్నెలను జూప  
గళమెత్తి కోయిలలు  
రాగాలు తీయ  
పరుగెత్తు సెలయేళ్ళు  
పాటలను పాడ  
పులకించి భూదేవి  
మొలకలను జూప  
అలరంగ ఈ జగతి అందాలతోడ  
'ఈశ్వర'యె పంపించ  
వచ్చేను అంటు  
యీ ధరకు తెచ్చేను  
కానుకల నంటు  
చేయెత్తి దీవించి  
యీ ప్రజల తాను  
బహుమతుల నీయంగ  
వచ్చేను నేడు  
బహు రూపమై తాను  
బహుధాన్య' నేడు...

––శుభాకాంక్షలతో,  
–సుప్రభ

# WORLD CLASS TRAVEL

A FULL SERVICE TRAVEL AGENCY

IATA ARC CLIA

DOMESTIC & INTERNATIONAL AIR TICKETS



AMTRAK TICKETS & VACATIONS



GOLF VACATIONS

HOTEL & CAR RESERVATIONS

VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE

DREAM CRUISES TO FIT EVERY BUDGET

SKI PACKAGES



VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES

SPECIAL GROUP RATES

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

FOR YOUR CONVENIENCE WE ARE OPEN

MONDAY THROUGH FRIDAY
9AM – 6PM

THURSDAY 9AM-- 8PM
SATURDAY 10AM – 5PM

1329 PRINCE RODGERS AVENUE
(ACROSS BRIDGEWATER COMMONS)
BRIDGEWATER
NEW JERSEY 08807

PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

# మెఱపులు : కృతజ్ఞతనందని హిత సందేశం

– వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ.

ఇది "థాంక్‌లెస్ ఎడ్వైస్" అన్న ఆంగ్ల ప్రయోగానికి స్వేచ్ఛానువాదం; "హిత" అన్న విశేషణం ఇరికించాను. ఎందుకంటే, అది కూడ నిరర్థకం అవుతున్నదే అన్న మనోవేదన వల్ల. ఈ ఆరాటం వ్యక్తుల జీవితపరంగానే కాక దేశ విధానాల విషయంలో కూడ వర్తిస్తుంది. పాతిక ఏండ్లకు పైగా అంతర్జాతీయ సందేశ ప్రదానవృత్తిలో ఉన్న నాకు ఎన్నో ఉదాహరణలు తలపుకు వస్తాయి, అందిన హిత సందేశం సకాలంలో ఆచరణలో పెట్టబడని సన్నివేశాలు. కారణాలు అనేకం.

ఈ శీర్షికలోని భావం సందేశకర్తకు కృతజ్ఞతలు దక్కటం లేదని కాదు, హితసందేశం కృతజ్ఞతాపూర్వకంగా తీసికొనబడటంలేదు, అని; ప్రతి సన్నివేశంలోను కాదు, చాలపట్ల అని. నేను "తెలుగు జ్యోతి" లో 1995 జూన్‌లో వ్రాసిన "ప్రియము, హితము" అన్న వ్యాసం మీలో కొందఱైనా చదివి ఉంటారు. దానికి కాలదోషం పట్టి ఉంటుందని తిరిగి అవే వాక్యాలు వ్రాయటం లేదు. వాటి మీద పై సోపానంగా ఈ వ్యాసం చిత్రిస్తున్నాను. అది కూడ మనసులో పెట్టుకుంటే, ఇందులోని ఉద్దేశ్యం మఱింత సులభంగా వ్యక్తమవుతుంది. లేకపోయినా ఫరవాలేదు.

హిత సందేశం అంటే, ఆ క్షణానికి కాక దీర్ఘకాలంలో ప్రయోజనవంతంగా ఉండేది. ఈ నిర్వచనంలోనే ఇమిడి ఉన్నది దానికి కృతజ్ఞత అందని దుస్థితి.

హిత వాక్యం పలికే వారిలో మూడు ముఖ్య గుణాలు లేక అర్హతలు ఉండాలి. ఒకటి మమత, శ్రేయోభిలాష. ఇది తమ పిల్లలమీద సర్వసాధారణంగా ఉంటుంది, కాని సందేశం ఎవరికి ఉద్దేశింపబడిందో వారిపైన కూడ ఇలాంటి మనోప్రవృత్తి ఉండాలి. రెండు, నిస్స్వార్థత. లౌకిక స్థాయిలో మనం వింటూ ఉంటాము "కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్టు" అన్నపదం. తన సలహావలన గ్రహీతకన్న తానే యెక్కువగా లాభ పడటం సంభవిస్తే, అది హితంగా పరిగణించలేము. ఈ వరుస చూచాయగా కనిపెట్టిన వారు ఆ సందేశం గ్రహించరు, గ్రహించ రాదు, తెలివిగలవారైతే. ఇది అంత సులభమైన విషయంకాదు, ఏ ఇన్సూరెన్సు, పెట్టుబడుల విషయంలోనో తప్ప. అంతర్జాతీయంగా గమనిస్తే, ఎన్నో సలహాలు అవి యిచ్చే వారికి (వారి సంస్థలకు), వారి దేశాలకు లాభకరంగా ఉంటాయి; కాని మసిబూసి మారేడుకాయగా చేసి అవి గ్రహీతకు వక్కాణిస్తే, గ్రహీతకు దుష్ప్రయోజనం కల్గుతుంది. ఇది తెలిసికొనగల గ్రహీత ఆ సలహాలను తీసికోడు. కాని అంత వివేకం లేని వారు అవి మిణుగురు పురుగులయినా ప్రకాశిస్తున్నవన్న భావంతో ఆచరణలో పెడతారు. ఇక్కడ మూలాంశమేమంటే, సందేశకర్తకు రహస్యంగానైనా స్వార్థం ఉన్నప్పుడు వాని సందేశం హితంగా పరిగణించరాదు.

ఇక మూడవది ముఖ్యార్హత. సందేశం ఇచ్చేవానికి ఆ విషయంలో సామర్థ్యం ఉండాలి. ఇది వ్యక్తిపరంగాను, దేశవిషయకంగాను వర్తిస్తుంది. మఱొక దేశ ప్రభుత్వానికి సలహా ఇచ్చేముందు ఆ విషయంలో మౌలిక విజ్ఞానం తగినంతగా ఉండటమే కాక, ఆ దేశంయొక్క ఆర్థిక–సాంఘిక పరిస్థితులను బాగా అవగాహన చేసికోగల్గి ఉండాలి. ఇది అనుకున్నంత తేలికగా అలవడేది కాదు. మఱొక దేశం – అందులో తనకు సహజానుభవం గల దేశాలకు భిన్నంగా ఉన్న దేశం–లోని సాంస్కృతిక నేపథ్యం, పరిపాలకుల దృక్పథాలు, దేశభక్తి–ఉగ్రత సంపూర్ణంగా అర్థం చేసికొనని దే సలహా సమర్పిస్తే దానివలన ప్రయోజనం కన్న నష్టం ఎక్కువగా కల్గవచ్చును. ఇది గ్రహించిన గ్రహీత ఆ సలహాకు లోను కాడు.

కాని విశాలదృష్టితో గమనిస్తే, అనుభవం దీనికి వ్యతిరేకంగా ఉంటున్నట్లు తోస్తుంది. కొన్నికొన్ని సలహాలను అటుంచి, సాధారణంగా సలహాదారులు అభివృద్ధినందుతున్న దేశాలకు ఇచ్చే సలహాలు సవ్యమైనవిగానే ఉంటాయి. వలసిన నిస్స్వార్థత, విజ్ఞాన పటిమ ఉన్న సలహాదారులు ఎందఱో వెనుకబడి ఉన్న దేశాలకు సందేశాలు ఇస్తూనే ఉన్నారు. కాని అందులో కొద్ది శాతం మాత్రమే ఆ దేశాలు స్వీకరిస్తున్నాయి. దీనికనేక కారణాలు ఉండవచ్చును. ఒక ముఖ్యమయినది–అసమంజసమైనది–నిరాసక్తి. సలహా దాని దారిన, మనం మన దారిన పోదామన్న మొండితనం. ఈ పరిస్థితిలో హితసందేశం కృతజ్ఞతనందని గా పరిణమిస్తుంది.

ఇక వ్యక్తులు, కుటుంబాలు, మిత్రులు–వీరి సందర్భంగా చూదాం. సందేశకర్తకు గల ప్రముఖ–అర్హత ఒకటి సందేశ స్వీకరణకు ఆటంకం అవుతుంది. ఇది చిత్రంగా ధ్వనిస్తుంది. సందేశ కర్తకు అనుభవం, వయసు ఉంటాయి, సాధారణంగా. సందేశ గ్రహీతలు–ముఖ్యంగా పిల్లలు, మిగత పిన్న వయస్కులు–తమ యౌవన గరిమ వలన, 'ఈ రోజులు వేఱు' అన్న ఊతపదంలోను, ఈయబడిన సందేశం అతి సులభంగా త్రోసివేస్తారు. సందేశ కర్తకు గల ప్రేమ, నిస్స్వార్థత వంటి అంశాలు వారి దృష్టికి వెంటనే తట్టవు. పైగా తోడి వారి త్రోపు బలవంతంగా వారిని మఱొక ప్రక్కకు లాగుతుంది. "సనాతన" దృక్పథం వల్ల వచ్చిన సందేశం విలువ అధునాతన దృక్పథంతో ఉవ్విళ్ళూరే వారికి పేలవంగా కనపడుతుంది. కొన్ని విలువలు శాశ్వతములన్న సత్యం వారికి కాలక్రమంగా కాని పొడగట్టదు.

ఈ లౌకిక కారణాలవల్ల హిత సందేశం ఈయగల వారు వెనుకంజవేసి మౌనంగా ఉండాలా అన్న ప్రశ్న చాలమందిని వేధిస్తుంది. అది అసమంజసమని నా తలపు. హిత సందేశం ఈయగల కొలది మంది తమ ధర్మం నిర్వర్తించకపోతే, కాల చక్ర పరిభ్రమణంలో తీరని లోటు వాటిల్లుతుంది. పది చినుకులు పడితే, ఏ ఒక్కటో ముత్తెమవుతుంది, అంతే గదా. మిగత తొమ్మిదికి నిస్పృహ చెంది వానదేవుడు బిగుసుకు పోతాడా, సాగరేతరంగానే కురుస్తాడా?

మఱొక మానసిక పరిణామ–అంశం ఉన్నది. హిత సందేశానికి కృతజ్ఞతనందించక పోయినా, గ్రహీత క్రమంగా తమ మొఱకుతనానికి, అవివేకానికి పశ్చాత్తాపం చెందుతాడు, పరితపిస్తాడు, విశ్లేషణవంతంగా మఱింత ఆలోచిస్తే, ఈ మనోభావ వలయం జీవితచక్రానికే ప్రతిబింబం అని తెలుసుకోగలం. మనుజులందఱు హితసందేశమే గ్రహించి ప్రవర్తిస్తే మన పుడమి స్వర్గమవుతుంది. అది భిన్నంగా సృష్టి అయి ఉన్న కారణంగా పైన వివరించిన హితసందేశ ప్రతిఘటనమన్నది సృష్టి రహస్యం మన విశ్లేషణను మలుపుతుంది.

అయితే సందేశకర్తలు తమ హితం గ్రహింపబడే తీరులో ఈయవలసి ఉంటుంది–శ్రీకృష్ణుని రాయబారంలాగా కాకుండా.(గ్రహించబడితే దీనికన్న హితం లేదు నిజమే, కాని అది గ్రహించటంలో సందిగ్ధత, వైరుధ్యం ఉబికేరీతిని ఆ మాయానాటక సూత్రధారి వెలిబుచ్చాడు.) ఈ "తీరు"లోనే కొంత ఇబ్బంది రేకెత్తుతుంది. సందేశకర్తకు తన హితవాక్యం స్వయంవిదితంగా ఉంటుంది. అది ఎదుటివారు ఎందుకు స్వీకరించరా అన్నది చిత్రంగా కనపడుతుంది. వారి స్వీకృతికడ్డం తగిలే అంశాలను వ్యర్థములన్నట్లు ప్రవర్తించక వాటి నేపథ్యంలో తమ సందేశం ఎలా అందించవలెనో వారు విచక్షణతో పరిశీలించి, తమ సందేశం ఆ తీరున అందించాలి. అపుడు కొంతవఱకైనా అది కృతజ్ఞతనందుకొననిదిగా పరిణమించని అవకాశం ఉంటుంది.

ఇది ఎంత ముఖ్యమైన సమస్యయో తెలిసికొానటానికి, మన యిటీవలి సమావేశాలలో అస్పష్టంగానో బహిరంగంగానో వెలువడుతున్న అభిప్రాయాలు కొన్నింటిని తిలకిస్తే చాలు. ప్రవాస భారతీయులందరినీ–తెలుగువారిని ముఖ్యంగా–కలవరపరిచే ఒక ప్రశ్న "పెద్ద మనుష్యుల" సంగతి (సీనియర్ సిటిజన్సు). నేనిచట స్పృశించేది వారి ఆరోగ్యం గురించి కాని, ధన సంపదను గురించి కాని, నివాస స్థలం గురించి కాని కాదు. తరువాతి తరంవారు దినంలో కొంత తడవు ఇంటిలోను అంతకన్న ఎక్కువసేపు బైటి సంఘంలోను మెలగుతూ పెరుగుతూ ఉన్నారు గదా. వారుమన సాంస్కృతిక పథం అవిచ్ఛిన్నంగా నిలుపవలెనంటే వారికి సమంజసమైన హితసందేశం ఈ పెద్దమనుష్యులు ఈయవలసి ఉంటుంది. అయితే అది కృతజ్ఞతనందనిగా బెడిసికొట్టే అవకాశం ఉంది. పోనీ మనకెందుకులే, వారి బాధ వారిది, ఎలాగో పెరుగుతూ సంపాదించుకుంటున్నారు గదా, అని పెద్దలు ఊరుకుంటే, నిజానికి అనుక్షణం వారి మనస్సులు సంతప్తమవటమే కాక, నేను పైన సూచించిన సహజ ధర్మం–అనగా హితసందేశం తాము ఈయవలసిన ఆవశ్యకత–తప్పినవారవుతారు. అంతేకాదు, భావికాలంలో ఈ పెరుగుతున్న తరం వారు ఒక స్థిరమైన సంస్కృతీబంధం కాని, పీఠం కాని లేక త్రిశంకుస్వర్గంలో వ్రేలాడినట్లు గడుపుతారు. అది ఈనాడు వారికి విపులంగాను, నిశ్చితంగాను, అర్థం కాదు. ఆనాటికి మించిపోయినదన్న వ్యాకులం వారిని బాధిస్తుంది, పైకి మేకపోతు గాంభీర్యం ఎంత చాకచక్యంతో ప్రదర్శించినా. వలసవచ్చిన పెద్దమనుష్యులకు–తమ వయసువారికి భారతదేశంలో లేని–సాంస్కృతిక బాధ్యత ఉన్నది, తరువాతి తరం దిద్దటంలో. ఈ దిద్దటం ("మిర్చిమసాలా" సినిమా చూసియే ఉంటారు గదా) వారిని అదుపులో పెట్టి అన్ని పద్ధతులలో అచ్చం తమవలెనే ఉండేలాగా చూడటం కాదు; కాలగమలంలో స్థలాంతరంలోని అనివార్య పరిణామాలతో తమ సంస్కృతిని మేళవించి సరసమైన పథంలో వారు ప్రవర్తించగల్గినట్లు చేయవలసి ఉంది. ఇది తేలిక కాదు; ఇది అసంభవము కాదు. ఎందుకంటే, ప్రతి వ్యక్తికి, తన కుటుంబం వేర్లు, తమ తలితండ్లులు తాత ముత్తాతల జీవిత విశేషాలు తెలిసికొని, వారి ప్రవర్తన విశేషాలు గ్రహించి వాటితో తమ బ్రదుకు బాట కొంతవరకైనా సమన్వయించుకోవాలన్న ఉబలాటం, గర్వం, క్రమంగా కల్గకపోదు. అలాంటి జిగీషలో తమ కుటుంబ–సంఘ సంస్కృతులను కూడ, మార్పులతోనైనా సరే, విస్మరించకుండా ఉండేట్లు ఈ "పెద్ద" మనుష్యులు పిన్నవారికి హితసందేశం ఈయాలి. ఇది తీగెమీద నడవటం వంటిది, కాని అనురాగ చాకచక్యాలు కరచాలనంతో సాధింపదగినదే. ఈ జిగీషను త్వరగా రేపి తమ సందేశం సరసంగా ఈయటానికి ప్రయత్నించాలి యీ పెద్ద మనుష్యులు. అప్పుడది కృతజ్ఞతనందనిదిగా కాక, అతి కృతజ్ఞతాస్ఫోరకంగా పరిణమిస్తుంది.

పెద్దలిచ్చిన పాత సందేశం కృతజ్ఞకే నోచుకున్నదనుకొానండి; కాలం గడుస్తున్న కొలది అది నిరసించిన వారికి పశ్చాత్తాపం కల్గుతుంది. ఇది నిర్మలమైన పశ్చాత్తాపం, ఎందుకంటే, అప్పటికి వారికి "హిత" మంటే యేమిటో దాని విలువ ఏమో పూర్తిగా అవగాహన అయి ఉంటుంది, జన సామాన్యపరంగా. అలాంటి పశ్చాత్తాపానికి ఆధ్యాత్మికంగా కూడ విలువ ఉంటుంది. ఈ అవకాశం, కాదు అదృష్టం, వారికి కల్గవలెనంటే, ప్రప్రథమంగా పెద్దలు వారికి సత్కాలంలో సరసమైన హితసందేశం వెల్లడి చేయాలి.

చివరికొక మాట, అది నిజానికి మొదటిదే. "హిత" మంటే ఏమో, అది "ప్రియము" కన్న ఎలా భిన్నమో, ఉత్తమమో అందరు తెలిసికొానవలసి ఉంటుంది.............

## చూసారా నా పేరు చివరన యం.డి?

'సత్య'

చూసారా మా పిల్లలు చేసే అలజడి ?
వేసుకోగలరా నగలు మా శ్రీమతితో పోటీపడి?
విన్నారా విస్తారంగా మాకున్న పలుకుబడి !
చూసారా నా పేరు చివరన యం.డి?

మేము వచ్చినప్పుడు నిలబడాలి
మేము చెప్పినప్పుడే కూర్చోవాలి
మేము ఇచ్చే అల్పదానం మోకాళ్లపై తీసుకోవాలి
చూసారా నా పేరు చివరన యం.డి?

వేస్తారా పూలదండలు నాకు సభలో
వేస్తారా చాటింపు మాగొప్పలు భువిలో
రాస్తారా మాభావి కార్యక్రమాలు పత్రికల్లో
చూసారా నా పేరు చివరన యం.డి?

అందాయి మీరు పంపిన అభినందన పత్రాలు
అందాయి మీరు తీసిన ఛాయాచిత్రాలు
పొందాము మీరు పంపిన ప్రశంసా పత్రాలు
చూసారా నా పేరు చివరన యం.డి?

పత్రాల్లో ప్రశంస లేశమేల?
చిత్రాల్లో శిరోజాలపై కాంతి వలయం ఏదీ?
ఆత్రంగా అడుగుతున్నా, కుతంత్రమా?
చూసారా నా పేరు చివరన యం.డి?

నా తల చుట్టుకొలత భూమధ్య రేఖంత
నా మనస్సు శకలం కొలవలేనంత
నా ధర్మబుద్ధి సూక్ష్మదర్శినిలో కనిపించనంత
చూసారా నా పేరు చివరన యం.డి?

మీరేమో మూలపేటలో ఉంటారు
మేమేమో పిరమిడ్‌లో ఉంటాం
మీ ఇళ్లు మా వంటిళ్లుతో సమానం అంటాం
చూసారా నా పేరు చివరన యం.డి?

మీరు రాసిన ఉత్తరానికి రాయం జవాబు
మీరు అడిగినా చెప్పం ఫోనులో జవాబు
నిలదీసి అడిగితే అసభ్యం అని జవాబు
చూసారా నా పేరు చివరన యం.డి?

---

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

**RETIREMENT PLANS**

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options:
  Securities and CDs

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**ANNUITIES**

* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# అమెరికాలో తెలుగుభాషకు భవిష్యత్తు ఏమిటి? – ఒక అభిప్రాయం

–కిడాంబి రఘునాథ్, Piscataway, NJ

అమెరికాదేశంలో ఉంటే మనకు తెలుగు అవసరమా? అనే ప్రశ్నకు సమాధానం "అవసరమే, మనం తెలుగువారం కాబట్టి". మనిషియొక్క విలువ, సంస్కారం, సంస్కృతి తన వేషభాషలవల్ల, జీవనరీతులవల్ల తెలుస్తుంది. ఎన్నివిధాలుగా మనం యితరదేశస్థులననుకరించినా మన రూపురేఖలు మనల్ని పట్టిస్తాయి. మనిషి తన ప్రక్కమనిషి ఉనికిని, సంఘంలోని స్థానాన్ని, ధనార్థవిషయంలోని వ్యత్యాసాన్ని, వృత్తులలోని తారతమ్యాల్ని, ప్రవృత్తులలోని హెచ్చుతగ్గులను విధిగా గుర్తిస్తాడు. తన స్థాయిని పెంపొందించుకోవడానికి పలురీతులుగా ప్రయత్నిస్తాడు. ప్రతిఘటిస్తాడు. అయితే అకళంక వ్యక్తిత్వాన్ని తప్పనిసరిగా గుర్తిస్తాడు. అంజలి ఘటిస్తాడు. నిర్దుష్టమైన వ్యక్తిత్వాన్ని సంతరించుకోవడం, సంవృద్ధి పరచుకోవడం ఎంతో అవసరం. సమాజంలోని 'చెడు'ని విసర్జించి 'మంచి'ని గ్రహించి తనకో స్థానాన్ని సృష్టించుకోవడం కూడా అవసరమే. అటువంటి ప్రత్యేకమైన వ్యక్తిత్వ సముపార్జనకు తన భాష తెలుగు భాష దోహదం చేస్తుంది.

మనం తెలుగువారం. మనభాష తెలుగు. తెలుగు నేర్చుకోవడం, తెలుగులో మాట్లాడడం, తెలుగులరీతిగా ఆలోచించడంవల్ల కలిగే నష్టాలకన్నా లాభాలే ఎక్కువగా కన్పిస్తాయి. మన కష్టసుఖాలచర్చ మనభాషలో రుచించినంతగా పరభాషలో ఉండదు. ప్రతిభాషకూ ప్రత్యేకమైన స్వభావం ఉంటుంది. అక్షరాలను పలకడం బట్టి, వాటిపొందికతో ఏర్పడే పదాలను బట్టి, ఆ పదాల కూర్పుతో జతగూడే వాక్యాలనుబట్టి, తెలుగుభాషకో నిర్దుష్టమైనశబ్దస్వరూపం ఏర్పడింది. ఆ శబ్దస్వరం మెదడుకు, మనస్సుకు ఆహ్లాదం, ఉత్సాహం కలిగిస్తుంది. ఈ సమన్వయంవల్లనే తెలుగుభాష సంగీతభాష అన్నారు. తెలుగుభాషలో ప్రతిశబ్దం వీనులవిందుగా ఉచ్చరించడానికి తగిన అక్షరస్వరూపం ఉంది. నిర్దుష్టమైన స్వరం ఉంది. ఉదాహరణకు 'ర','ఱ'లు, 'రు', 'ఋ'లు. ఒక్కొక్కటి వేరువేరుగా పలకాలి. అయితే నవీనకాలంలోని కొందరు ప్రబుద్ధులు అన్ని శబ్దాలను ఒకేరకంగా పలుకుతున్నారు. అలా చేయడంవల్ల భాషస్వరూపం మారుతుంది. రాను రాను తన ప్రత్యేకతను పోగొట్టుకుంటుంది. ఆడలేని సాని మద్దెల ఒడన్నట్లు ప్రయత్నం చేయకుండా బాషదే తప్పని మార్చడం సమంజసంకాదు.

చిన్నతనంనుంచి మనం ఆంధ్రదేశంలో చిన్నిచిన్ని పదాలు, ఉదాహరణకు 'చేతిలో వెన్నముద్ద', 'తారంగం తారంగం', నేర్చుకోవడంవల్ల నోరుతిరిగి పదాలను ఉచ్చరించడానికి వీలవుతోంది. సుమతి, వేమన, భాస్కర మొదలగు శతకాలు, సుభాషితాలు మొదలగు పద్యరత్నాలవల్ల, పంచతంత్రం మొదలగు కథలు చదవడంవల్ల చాలా చిన్నతనమునుంచే మంచిచెడులను, సౌశీల్యమైన జీవనరీతులను మలచుకోవడానికి సహాయపడుతున్నాయి.ఇటువంటి అపురూపసాధనాలు మరేభాషలోనూ లేవంటే అతిశయోక్తి కాదేమో! మన పిల్లలకు తెలుగు నేర్పించాలా అనే సందిగ్ధతలో పడేముందు, ఆ భాషను మనం నేర్చుకోవడంవల్ల ఎటువంటి లాభాలు, నష్టాలు లభించాయి అని ప్రశ్నించుకుంటే అందులోనే జవాబు దొరుకుతుంది.

గత ఇరవై సంవత్సరాలలో ఆంధ్రదేశంలోనే (హిందుదేశ పురావస్తుపరిశోధనాలయం జరిపిన జమాబందివల్ల హిందూదేశంలో హిందీ, బెంగాలీల తరువాత ఎక్కువమంది మాట్లాడేభాష తెలుగు అని తేలింది) తెలుగుమీద మమకారం క్రమక్రమంగా తగ్గిపోతోంది. ఇంగ్లీషు, ఇతర భాషాపదాలు లేని కథలు, గేయాలు చాలా తక్కువయ్యాయి. అందరూ ఇంగ్లీషులో ఆలోచించి ఆ ఆలోచనలను తెలుగులోనికి అనువదిస్తున్నారు. తెలుగులో తగినపదాలు లేవండి అని వారంటారు. కానీ, తెలుగులోనే ఆలోచిస్తే ఆ ఆలోచనలకు తగిన పదజాలం దానంత తనే వస్తుంది. ఇంగ్లీషుభాష తెలియకుండానే, కవిత్రయం, త్యాగయ్య, అన్నమయ్యలు, వీరబ్రహ్మేంద్రస్వామి తమ అభిప్రాయాలను చక్కగా తెలుపగలిగారు. కలకాలం ఉండేరీతిగా రచనలు చేయగలిగారు. అయితే వారికాలం సాంకేతికంగా వృద్ధిపొందలేదుకాబట్టి అలా రాయగలిగారు,మనమున్నకాలంలో ఆ పదజాలంలేకుండా మన అభిప్రాయాలను వ్యక్తం చేయలేము అనేవారుకూడా ఉన్నారు. కానీ ప్రతిపరికరానికి, అవసరానికి, మనభాషలోనే నామకరణ చేయవచ్చు. ముందుచెప్పినట్లు ప్రయత్నం ముఖ్యం.

అమెరికాలో తెలుగు ఎలా నేర్పించాలి? అని ప్రశ్నవేస్తే, పుట్టిన పసికందును చూసి హౌ ఆర్‌యూ అని అనకుండా, ఎలా ఉన్నావమ్మా అని మొదలుపెడ్తే పిల్లలకు తెలుగు తనంతతానే వస్తుంది. ఇంగ్లీషురావడం ఈ దేశంలో సులభం. హిందూదేశంలో మనందరికీ రెండు మూడుభాషలు తప్పకుండా వస్తాయి. తెలుగుభాషలోని ఉచ్చారణవల్ల ఇతరభాషలు నేర్చుకోవడం సులభం. తెలుగువాడు మూడునెలలు వేరేదేశంలో ఉంటే అక్కడిభాషను, వారి అనుకరణలను ఇట్టే పట్టేస్తాడు. ఇవన్నీ తెలుగుభాషలోని నుడులు, నానుడులు, రచనవచనారీతులను నేర్చుకోవడంవల్లనే అతి సులభమౌతుంది.

అమెరికా లో తెలుగును వ్యాప్తిచెయ్యాలి అని నిశ్చయిస్తే తప్పకుండా చేయవచ్చును. ఎలా అంటే ఇతరులు తెలుగువారు అని తెలిసినప్పుడు తెలుగులోనే పలుకరించడం, మాట్లాడడం. పిల్లలతోకూడా సాధ్యమైనంతవరకు తెలుగులోనే మాట్లాడడం, వారినికూడా తెలుగులోనే మాట్లాడమని ప్రోత్సహించడం, వారికి తెలుగుకథలను, పద్యాలను అర్థం చెప్పి నేర్పించడం, తెలుగుకార్యక్రమాలకు తీసుకవెళ్ళడంలాంటివి చెయ్యాలి. ఇలాగ కృతకృత్యులైనవారు చాలామంది ఉన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్టు ప్రయత్నిస్తే ఫలితం తప్పక కనబడుతుంది.

అమెరికాలో తెలుగుభాషకు భవిష్యత్తు ఉందా? అంటే ఉందని, ఉంటుందని, ఉండవలెనని నాజవాబు. 1971లో ఈ దేశానికి వలసవచ్చిన మేము 1998లోకూడా ఇంకా తెలుగు మాట్లాడుతూ ఉన్నాంకదా. ఈ మధ్యకాలంల తెలుగుదేశంనుండి ఎంతోమంది వలస వస్తున్నారు. మొదట్లో వారు తెలుగు మరిచిపోదామని ఎంత ప్రయత్నించినా, రానురానూ తనకు, తనవారికి ఈ సంఘంలో నిర్దుష్టస్థానం సంపాదించుకోవాలంటే తన సంస్కృతిని, సంప్రదాయాన్ని మరచిపోకూడదని నిలకడమీద తెలుస్తుంది. ఉదాహరణకు గత 25 సంవత్సరాలుగా ప్రతి ఊర్లోనూ తెలుగు సంఘాలు ఏర్పడి తెలుగు కార్యక్రామాలు నిర్వహించడం, ప్రతియేటా యావత్తమెరికా తెలుగు సమావేశాలలో వేలసంఖ్యలో తెలుగువారు పాల్గొనడం చూస్తూనే ఉన్నాము. తెలుగుజ్యోతిలోనూ అమెరికావారి దగ్గరనుండి ఎక్కువగా రచనలు వస్తున్నాయి. వంగూరి ఫౌండేషన్‌వారు ఇప్పటికి నాలుగు అమెరికావారి కథానికల సంకలనాలు ప్రచురించి, అయిదవది ఈ మేనెలలో విడుదల చేస్తున్నారు. అయితే మనమందరం అమెరికాలో జననమొందినవారికి మనభాషను గూర్చి చెప్పడం విధిగా అలవరచుకోవాలి. ముఖ్యంగా ఇంట్లో ఆ వాతావరణమును సృష్టించాలి. బయట ఏ భాషలో మాట్లాడినా ఇంటికి వచ్చిన తరువాత తెలుగులోనే మాట్లాడాలి అనే ఆంక్షలు విధించాలి. పిల్లలకు 9 సంవత్సరాలు వచ్చేంతవరకు ఇలా ప్రయత్నిస్తే వారికి అదే అలవాటవుతుంది. ఇలా ప్రయత్నంచేసి సాధించినవాళ్ళు ఎందరో ఉన్నారు. ఈ మధ్య భాష నేర్పించడానికి కంప్యూటరు యంత్రయుగంలో ఉన్న మనకు ఎన్నో పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పరికరాలను ఉపయోగించుకొని ఈ దేశానికి తగిన తెలుగు బోధనాపద్ధతులను ఇక్కడి స్థిరపడ్డవాళ్ళే ఇక్కడి పిల్లలకనుగుణమైనరీతిలో సృష్టించాలి. అన్నిటికన్నా ముఖ్యమైంది మనం తెలుగువారమని గర్వంగా చెప్పుకోగలగాలి...........

## VI. Counting in Telugu (contd.)

V. Vemuri

### 5. Miscellaneous Items

(a) Cardinal numbers are often combined in pairs, usually with a sandhi operation (cf. see the chapter on Sandhi) to express an approximation. For example:

రెండుమూడు రోజులలో = In 2 to 3 days

నాలుగయిదు గంటలలో = In 4 to 5 hours

అయిదారు నిమిషాలలో = In 5 to 6 minutes

ఇద్దరుముగ్గురు = Two to three people

(b) Telugu speaking people often use the word "ఒక" before a cardinal to indicate an approximation. This habit is more in vogue with larger numbers than smaller numbers. For example, "ఒక ఇరవై మంది ఉంటారు" conveys the meaning that "about twenty people are there."

### 6. Telugu Ordinal Numbers

| | | |
|---|---|---|
| 1st | ఒకటవ | o-ka-τa-va |
| 2nd | రెండవ | ren-δa-va |
| 3rd | మూడవ | mu-δa-va |
| 4th | నాలుగవ | na-lga-va |
| 5th | అయిదవ | i-da-va |
| 6th | ఆరవ | a-ra-va |
| 7th | ఏడవ | e-δa-va |
| 8th | ఎనిమిదవ | e-ni-mi-da-va |
| 9th | తొమ్మిదవ | to-mmi-da-va |
| 10th | పదవ | pa-da-va |

The rule to extend this to higher cardinals is straightforward.

### 7. Sanskrit Cardinals

| | | |
|---|---|---|
| 1 | ఏక | e-ka |
| 2 | ద్వ | d-va |
| 3 | త్రి | t-ri |
| 4 | చతుర్ | ca-tu-r |
| 5 | పంచ | pan-ca |
| 6 | షష్ట్ | sa-st |
| 7 | సప్త | sap-ta |
| 8 | అష్ట | a-s-ta |
| 9 | నవ | na-va |
| 10 | దశ | da-s'a |
| 11 | ఏకాదశ | e-ka-da-s'a |
| 12 | ద్వాదశ | dva-da-s'a |
| 13 | త్రయోదశ | tra-yo-da-s'a |
| 14 | చతుర్దశ | ca-tur-da-s'a |
| 15 | పంచదశ | pan-ca-da-s'a |
| 16 | షోడశ | sho-δa-s'a |
| 17 | సప్తదశ | sap-ta-da-s'a |
| 18 | అష్టాదశ | as-τa-da-s'a |
| 19 | నవదశ | na-va-da-s'a |
| 20 | వింశతి | vim-s'a-ti |
| 30 | త్రింశత్ | tri-m-s'at |
| 40 | చత్వారింశత్ | ca-tva-rim-s'at |
| 50 | పంచశత్ | pan-ca-s'at |
| 60 | షష్టి | sa-sh-τi |
| 70 | సప్తతి | sap-ta-ti |
| 80 | అశితి | a-s'i-ti |
| 90 | నవతి | na-va-ti |
| 100 | శత | s'a-ta |
| 1000 | సహస్ర | sa-ha-sra |
| 10, 000 | ఆయుత | a-yu-ta |
| 100, 000 | లక్ష | la-ksha |
| 10,00 0000 | ప్రయుత | pra-yu-ta |
| 10,00 000o | కోటి | ko-τi |

### 8. Sanskrit Ordinals

In formal Telugu, such as in wedding invitations, one often finds Sanskrit ordinals. These ordinals are also popular while counting the chapters of classical books.

| | | |
|---|---|---|
| 1st | ప్రథమ | pra-dha-ma |

| | | |
|---|---|---|
| 2nd | ద్వితీయ | dvi-ti-ya |
| 3rd | తృతీయ | tri-ti-ya |
| 4th | చతుర్థ | ca-tur-dha |
| 5th | పంచమ | pan-ca-ma |
| 6th | షష్ఠ్య | shash-tya |
| 7th | సప్తమ | sap-ta-ma |
| 8th | అష్టమ | as-ta-ma |
| 9th | నవమ | na-va-ma |
| 10th | దశమ | da-s'a-ma |

## 9. Fractions

| | | |
|---|---|---|
| పావు | pa-vu | quarter |
| అర్ధ | a-rdha | half |
| ముప్పాతిక | mu-ppa-ti-ka | three-quarters |
| ఒకటింపావు | o-ka-τim-pavu | one and a quarter |
| ఒకటిన్నర | o-ka-τin-nara | one and a half |

## 10. Times of Day

| | | |
|---|---|---|
| ఒంటి గంట | on-τi gan-τa | one'O clock |
| రెండు గంటలు | ren-δu gan-τa-lu | two'O clock |
| ఒకటీ పది | o-ka-τi pa-di | one ten |
| రెండున్నర | ren-δun-nara | two thirty |
| మూడుంపావు | mu-δum-pavu | three fifteen |
| పావు తక్కువ నాలుగు | pavu ta-kku-va na-lugu | quarter to four |

(a) Notice the special form of "one." Literally, ఒంటి means 'lone'. Other occassions where this usage occurs are: ఒంటి బ్రాహ్మడు, lone brahmin; ఒంటిమిట్ట, Lone Hill, the name of a village of historical importance, ఒంటి కాలు మీద, on one leg; etc.

(b) In Telugu there four words in vogue to indicate AM and PM. The times are approximate.

1 AM to 6 AM: తెల్లవారు జాము

6 AM to 12 N: ఉదయం, పొద్దుట

12 N to 4 PM: మధ్యాహ్నం

4 PM to 7 PM: సాయంత్రం, సాయంకాలం

7 PM to 12 AM: రాత్రి

(c) With this convention, the following translations are acceptable:

10 AM: ఉదయం 10 గంటలు

6.30 PM: సాయంత్రం ఆరున్నర

3.15 PM: మద్యాహ్నం మూడుంపావు

3.50: పది నిమిషాల తక్కువ నాలుగు

4.10 AM: తెల్లవారుఝామున నాలుగూ పది.

Notice how the న is added at the end of the first Telugu word in the last line above, whereas such an addition was not required for the first three cases.

(d) In Telugu the word జాము (ja-mu) is sometimes used. This is an anachronism from ancient times. A ja-mu is three hours long. The traditional day begins at Sun rise (approximately 6 AM). So the end of the second ja-mu is mid-day. Examples of using this term are:

Ex. 1: జాము పొద్దు ఎక్కింది = It is mid-morning (literally, the Sun has climbed for a three hour duration).

Ex. 1: మూడవ జాము నిద్రలో ఉన్నాను = I am in the middle of my sleep (literally, my sleep has enetered the thrid quarter of the night). In this last expression, the assumption is that the counting has begun at 6 PM.

## 11. Singles, Aggregates, Multiplicatives

Emphasis is obtaibed by prolonging the last vowel.

To emphasize one item: ఒక్కటీ

To emphasize one male person: ఒక్కడూ

To emphasize one female person: ఒక్కతీ

To emphasize two items: రెండూ

To emphasize a team of two people: ఇద్దరూ

To emphasize a group of ten people: పదిమందీ

To emphasize all people: అందరూ

To emphasize only some people: కొందరు మాత్రమే

Two-fold: రెట్టింపు, రెండు రెట్లు, రెండింతలు

Three-fold: మూడు రెట్లు, మూడింతలు

## 12. Dates

(a) The word వారం is used both to refer to the day of the week as well as the week itself. Purists tend to use the Sanskrit word వాసరం for the day of the week and వారం for the seven-day period. The days of the week are:

| | | |
|---|---|---|
| ఆదివారం | a-di-va-ra-m | Sunday |
| సోమవారం | so-ma-va-ra-m | Monday |
| మంగళవారం | mon-ga-la-va-ra-m | Tuesday |
| బుధవారం | bu-dha-va-ra-m | Wednesday |
| • గురువారం<br>• లక్ష్మివారం | • gu-ru-va-ra-m<br>• la-ksh-mi-va-ra-m | Thursday |
| శుక్రవారం | s'u-kra-va-ra-m | Friday |
| శనివారం | s'a-ni-va-ra-m | Saturday |

(b) Both the English and Telugu months are equally popular. First, the English months:

| | | |
|---|---|---|
| జనవరి | ja-na-va-ri | January |
| ఫిబ్రవరి | fi-bra-va-ri | February |
| మార్చి | ma-r-ci | March |
| ఏప్రిలు | e-pri-lu | April |
| మే | me | May |
| జూను | ju-nu | June |
| జూలై | ju-lai | July |
| ఆగస్టు | a-ga-s-τu | August |
| సెప్టెంబరు | sep-τem-ba-ru | September |
| అక్టోబరు | ac-τo-ba-ru | October |
| నవంబరు | na-vam-ba-ru | November |
| డిసెంబరు | δi-sem-ba-ru | December |

(c) The names of the Telugu months are:

| | | |
|---|---|---|
| చైత్రం | cai-tra-m | ~c March |
| వైశాఖం | vai-s'a-kha-m | ~c April |
| జ్యేష్ఠం | jye-sh-τha-m | ~c May |
| ఆషాఢం | a-sha-δa-m | ~c June |
| శ్రావణం | s'ra-va-na-m | ~c July |
| భాద్రపదం | bha-dra-pa-da-m | ~c August |
| ఆశ్వీజం | a-s'vi-ja-m | ~c September |
| కార్తీకం | ka-r-ti-ka-m | ~c October |
| మార్గశిరం | ma-r-ga-s'i-ra-m | ~c November |
| పుష్యం | pu-shya-m | ~c December |
| మాఘం | ma-gha-m | ~c January |
| ఫాల్గుణం | fa-l-gu-na-m | ~c February |

(d) Expressions of time involving days of the week show as a suffix నాడు (na-δu), those involving months లో (lo), or more explicitly మాసం లో (ma-sam-lo). For example,

ఆదివారం నాడు = on Sunday

ఫిబ్రవరి లో = in February

కార్తీక మాసం లో = in *ka-r-ti-ka-m*

(e) The words తేదీ (te-di) and తారీకు (ta-ri-ku) both mean 'date'. It is implied in expressions such as:

జనవరి ఒకటి = January 1st

జనవరి ఒకటిన = on January 1st

Notice how the suffix న is used to imply "on" a certain date.

(f) The cardinal numbers can be used in conjunction with తారీకున or తారీకు నాడు. For example,

మార్చి పదిహేనవ తారీకున = on March 15th

మార్చి పదిహేనవ తారీకు నాడు = on March 15th

**13. Exercise**

1. Say the following phrases aloud.

ఒక రూపాయి, రెండు రూపాయిలు

నూరు రూపాయిలు, నూటపదహార్లు

2. What are the Telugu words for the following numbers?

21, 36, 170, 177, 500, 712.

3. Read the following sentences and guess their meaning. Note the emphasis on group size.

ఒక్కడూ పార్టీకి రాలేదు.

ఇద్దరూ రాలేక పోయారా?

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS
OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level | | 20 yr. Level | |
|---|---|---|---|---|
| | **Male** | **Female** | **Male** | **Female** |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. | | Yrs. Payable | | 20 yrs. | | Cash Value Age 65 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | Male-Female | | Male-Female | | Male-Female | | Male-Female | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

**Northwestern Mutual Life®**

The Quiet Company

# ఆశుకవితా విలాసం

నివేదిక: దూసి ధర్మారావు, Srikakulam, AP

శ్రీ సరస్వతి చిగురు పెదవిని చిటిలి పొదలిన హాసరేఖా!
పరమపురుషుని పరమసిరియై, పచ్చగా నునువెచ్చగా
ప్రకృతి వ్రాసిన ప్రణయలేఖా! ఓ విశాఖా!
నింగినుండి నేలదాకా పొంగిపొరలిన తేనెవాకా!
నాగఫణి నవనీత వనహితమందు వెలసిన కల్పశాఖా!
ఓ విశాఖా! ఓ విశాఖా!!

సహస్రఫణి శ్రీ మాడుగుల నాగఫణిశర్మ కళాభారతిలో నవంబరు 2 వ తేదీన పై విశాఖనగర వర్ణనతో తమ ఆశుకవితావధానానికి నాంది పలికారు. విశాఖనగరంలో కొందరు మహిళలు మన సాహిత్యం, సంస్కృతి ప్రతిబింబించే కార్యక్రమాల నిర్వహణకోసం 'సౌందర్యలహరి' పేరుతో సంస్థ స్థాపించారు. వారి తొలికార్యక్రమం శ్రీ శర్మగారి ఆశుకవితావిలాసం. అప్రస్తుత ప్రసంగికులుగా హైదరాబాదు ఆంధ్రప్రభకు చెందిన శంకరనారాయణ పాల్గొన్నారు. "శర్మగారు ఆంధ్రదేశంలో అవధానాన్ని నిత్యావసరవస్తువు చేశారు. అది విలాసం ఎలా అవుతుంది?." అని అన్నారాయన.

తెలుగువాళ్ళకు మాత్రమే జాతీయమైన వారసత్వసంపద అవధానప్రక్రియ. ఇది మనకు గర్వకారణం. ఇటీవలి కాలంలో సాహిత్యాభిమానులు పద్యాన్ని ఆదరిస్తున్నారు. ఇందుకు నిదర్శనం అవధానం ప్రజాదరణ పొందడం. శర్మగారు తమ విలక్షణ పద్యపఠనా సామర్థ్యంతోనూ, సమాస నిర్మాణశిల్పంతోనూ, విశిష్ట సంస్కృత పాండితీవిభవంతోనూ అవధానాన్ని తెలుగు హృదయాలకు చేరువ చేస్తున్నారు.

చిత్రకవి ఆత్రేయ:

జయహో! మహాంధ్రజననీ!
సుందర బృందావనీ! పావనీ!

ఈ పల్లవితో ఒక గేయం చెప్పండి.

శర్మ (అవధాని):

నీ పెదవుల దరహాసం ఎపుడు వాడిపోనిదనీ
నీ చల్లని కంటిచూపు పరవశించి పాడనీ!
గుండెను రాపాడనీ!
పరవశించి కన్నుమూసి నీ పాదాల వాలనీ!

పై గేయం దేశభక్తి ప్రబోధితమై సభికులను అలరించింది. అప్రయత్నంగా వచ్చిన అంత్యప్రాసాలంకారం బాగుంది.

అవధాన సరస్వతి కవితా కళా తపస్వి పేరాల భరతశర్మగారు "నిశ్చలంగా ఉండిన మెరుపుతీగను వర్ణించండి" అన్నారు.

కవితారూపంలో నిశ్చలమైన మెరుపుతీగ భరతశర్మగారే అంటూ అవధాని ఈ క్రింది పద్యం చెప్పారు.

వరకవితా స్థిరరూపము
వరమై చిరమై నితాంత వైభవకరమై
స్వర సర్వస్వ స్వరమై
మెరుపే నిశ్చలమునైన మేనే నీవా.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి నన్నచోడుని కుమారసంభవంలో శివాభిషేకం చేస్తున్న శ్రీమన్నారాయణుని వర్ణించే పద్యం చెప్పి "అవధానిగారూ! ఈ కార్తీకమాసంలో విష్ణుమూర్తి శివుని పూజించే పద్యం చెప్పండి" అని కోరారు. అవధానిగారు ఇలా అన్నారు.

నాభికమలమ్మున బ్రహ్మ నవకమయ్యె
హృదయకమలమ్ము కమలాస్యసదనమిదియె
ధన్యకార్తీక దేహ మూర్ధన్యమూర్తి
విష్ణుపూజనమందుకో విమలకీర్తి.

చర్లకమల: శంకరాభరణం, ఆనందభైరవి పదాలు ప్రయోగించి కురుక్షేత్రయుద్ధాన్ని వర్ణించండి.

అవధాని:

అరుణంబై, అవిభేద్యమై, బహుశరవ్యాపారపారీణమై
కరి మూర్ధ్యంచిత శంకరాభరణమై, కాంతార ఘోషంబునై
కురుయుద్ధంబది సంఘటించె జగముల్ ఘూర్ణిల్లగా శ్రీహరి
స్మరణన్ వెల్గెను దివ్యరీతి విజయచ్ఛాయైక కళ్యాణియై
అరుదై వర్షిత సత్సుధాలహరియై ఆనంద ధీ భైరవిన్.

మహాభారతంలో నన్నయశైలికి సమీపంగా సమాసాల పోహళింపుతో సాగిన పై పద్యం చాలా గొప్పగా వచ్చింది. పృచ్ఛకులు కోరిన రాగాలతో పాటు కళ్యాణికూడా కలిసి విందుచేసింది.

యువకవయిత్రి 'కోయిల': స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా స్త్రీపాత్ర ఒక వృత్తంలో చెప్పండి.

అవధాని: భారతమందు స్వర్ణమయ భాగ్యమహోత్సవ దివ్యవేళలన్
భారమటంచు నెంచక, శుభప్రతిభన్, ప్రతిభంగిమమ్మునన్
సారవచస్కలై నిభృతసాధిత దివ్యమనస్కలై ప్రభా
పూర తపః ప్రవిష్టలయి పూర్ణత భారతి కొల్వగావెలన్.

అవధాని గొప్ప సంస్కృత పండితులైనందువలన ప్రాచీన భారతయుద్ధం వర్ణించే సమాసాల లాంటి సంస్కృతసమాసాలే అధునిక స్వర్ణోత్సవాలను వర్ణించినప్పుడూ వినిపించాయి. శుభ ప్రతిభ, నిభృతసాధిత దివ్యమనస్కలు, ప్రభాపూర తపః ప్రవిష్టలు వంటి సమాసాలకు బదులు రవంత తెలుగుతనంతో పద్యం చెబుతే శ్రోతలకు సందేశం మరింత ఒంటబట్టడమే కాకుండా, అవధానప్రక్రియ ప్రయోజనవంతం అవుతుందనిపించింది.

విశాఖ పూర్వ మేయరు శ్రీ డి.వి. సుబ్బారావు ఆ నాటి గాంధీయుగాన్నీ, ఈ నాటి బ్రాందీయుగాన్నీ ఓ గీతపద్యంలో వర్ణించండి.

అవధాని: నాటి మొక్కల భవితకానాటివాడు
నలిపి కోసెను పూల నీనాటివాడు
భవ్యమద్భుత స్వాతంత్ర్యఫలరసమ్ము
గ్రోలగలవాడు ఏనాటి బాలుడౌనొ!

ఇంత చిన్నిపద్యంలోనే కవితామయంగా రెండుయుగాలకీ గల తేడాను ధ్వనించినతీరు బాగుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇదివరలో శర్మగారు వ్రాసిన గేయం ఇలా చదివారు.

అవధాని: త్యాగధనుల ఆకారం నిరాడంబరం
వారిచ్చిన స్వాతంత్ర్యం మనకు సంబరం
నమామి దేశమాతరం
మళ్ళీ త్యాగానికి వచ్చిందిపుడవసరం.

సంస్థ పేరు సౌందర్యలహరి. సభ్యులంతా స్త్రీలు. స్త్రీ సౌందర్యాన్ని చెప్పమని కోరారు.

అవధాని: అమ్మలు సౌందర్యమ్ముల
కొమ్మలు శ్రీ సూర్యకాంత కోమల మతులౌ
చెమ్మల ఎద లోకమ్ములు
సొమ్ములు ఈ భరతజాతి సూనృతికెపుడున్.

రాధాదేవి: అవధానిగారూ! మీలో నేను నిర్గుణపరబ్రహ్మాన్ని దర్శిస్తున్నాను. ఆ నిర్గుణపదాన్ని పద్యంలో వర్ణించండి.

శంకరనారాయణ: రాధాదేవిగారూ! మీకు నా థాంక్స్.. మీరు అవధానిలో నిర్గుణపరబ్రహ్మం చూస్తున్నప్పుడు నాలోని దుర్గుణపరబ్రహ్మాన్ని చూస్తారేమో అని భయపడ్డాను. అలా జరగలేదు.
సభ హర్షధ్వానాలతోరణమే అయింది.

దివాకర్ల రామ్మూర్తి: సౌందర్యలహరి యొక్క అద్వైతాన్ని వర్ణించండి.

అవధాని: బిలహరి సౌందర్యలహరి
లలితాశ్రీ కవనకుసుమ లావణ్యదమై
నిలిచిన రాగాలోకము
నిలుపును వేవెన్నెలలు వివేకము మీరన్.

ఈ ప్రశ్న సమాధానం రెండూ సామాన్యులకంటే తత్వజ్ఞులకు బాగా అవగతం అయి ఉంటాయి.

జి.పి.యమ్. రెడ్డి: ఆధునిక సమాజాన్ని అవధానాలు ఎంతవరకు చైతన్యపరుస్తున్నాయి? ఒక సీసపద్యంలో చెప్పండి.

శంకరనారాయణ: అవధానిగారు సీసాలు వినియోగించడంలో కడు సమర్థులు. చక్కని సీసాన్నే మీకందిస్తారు. (సభ హాయిగా నవ్వుకుంది.)

అవధాని: నిఖిల కర్తవ్యార్థ నిర్నిద్ర జగతికిన్
కొసరి మేల్కొల్పైన కోడికూత
వైరక్షరాఖ్యాత నతలోకమున
మేటి శ్రీలు చిందెడి చేతిరాత
ఛందోధ్వ వైముఖ్యమందిన లోకాన
దిక్కుతోచని చోట దివ్యగీత
పటువు గల్గిన యట్టి పద్యమ్ము నెడబాసి
పరుగెత్తువారికి పసిడివాత

లేతపెదవుల శారదా మాతృమూర్తి
నోటజారిన అమృతంపు తేటకాదె
అస్మదీయంబు నవధాన మద్భుతంబు
సకల పండితలోక కాంక్షా ఫలంబు.

శంకరనారాయణ: ఆర్టీసీ వారి రూల్సు ప్రకారం బస్సులో లైట్లు ఆర్పి సెల్ఫ్ కొట్టవలెను.

అస్మదీయంబు అవధానమద్భుతంబు అనే అవధాని స్వోత్కర్షను శంకరనారాయణ పై విధంగా చమత్కరించినందుకు సభాసదులు నవ్వుకున్నారు.

కస్తూరి: అమృతమూ విషమూ అదే సముద్రంలో పుట్టినట్టు ఇల్లు నరకమైనా స్వర్గమైనా ఇల్లాలే కారణం. స్త్రీ పాత్రపై పద్యం చెప్పండి.

అవధాని: కాంత కడకంట పొంగును కడలి అడలి
కలికి కొసచూపు వెన్నెలల్ చిలికి కురియు
శాంత విక్రాంత ఆశాంత కాంతిరేఖ
అలరు పూవులో పొదిగిన అగ్ని పడతి.

ఈ పద్యం చివరలో కవితామయమైన అభివ్యక్తి, ఈ ఆశుకవితా విలాసానికే మకుటాయమానం.

శ్రీ కల్యాణరామం: ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ హస్తం ఉంటుందంటారు. స్త్రీ ఔన్నత్యాన్ని ఉదహరిస్తూ పద్యం చెప్పండి.

శంకరనారాయణ: ఒక్కొక్క పురుషుని విజయం వెనుక అనేకమంది స్త్రీల హస్తాలు కూడ ఉండవచ్చునేమో!
సభ కరతాళధ్వనులతో సంతోషించింది.

అవధాని: విజయలక్ష్మియె స్త్రీయైన విధమునందు
స్త్రీలు లేనట్టి పురుషుని తీరదేది?
లోకమంతయు సహిత స్త్రీ లోకమైన
అమృత గళసీమ! లోక కళ్యాణరామ!!

కేశవపట్నం తిరువేంగళయ్య: భగవద్గీత మీద మంచి పద్యం చెప్పండి.

అవధాని: కృష్ణచైతన్య సుందరోద్గీత గీత
కాల సర్వస్వ జీవేశ గీత గీత
నరుని జన్మకు నిజ తపోవరము గీత
గీత మార్గగ గల్గిన గీత గీత.

తరువాత 'అమ్మ' చిత్రపటాన్ని వర్ణించమని ఏ. నాగరత్నం కోరారు. అవధాని వర్ణిస్తూ మధ్యలో ఆలోచనలోపడి ఆలస్యం జరిగింది. ఆ నిశ్శబ్దాన్ని పూరిస్తూ,

శంకరనారాయణ: ఈ ప్రసారం ఇంతటితో సమాప్తం. రేపటి ప్రసారంలో ఇదే మీటర్లమీద మళ్ళీ మనం కలుసుకోవడంలేదు.

సభికులకు అవధిలేని ఆనందం.

శ్రీ రాధాకృష్ణ: సరస్వతీదేవిని వర్ణిస్తూ సీసపద్యం చెప్పండి.

అవధాని: విద్యామహాపేటి పేటికాక్షర శాటి
సాటిలేనట్టి భాషావధూటి
ధూటీ పదాటోప ధూర్వాహ చంక్రమ్య
మాణ పుష్పసమేత మంజువాటి
వీణాస్వరాలాప విద్యార్థ గంధర్వ
కిన్నరీ బృంద సంకీర్త్య మేటి
పుస్తకాంశుక శుకప్రసార మాధుర్య
ధుర్యమైనట్టి ధీ చర్యకాది

తారకోపనిషద్వార తోరణంబు
క్రమకమనీయ మత్కావ్య కారణంబు
కాళిదాసాది కవికల్ప కల్పకంబు
రాధకృష్ణమైనట్టి ఆరాధ్యమూర్తి.

శంకరనారాయణ: అవధానిగారు 'టీ'లు అందించడంలో చాలా ప్రావీణ్యం సంపాదించారని ఈ పద్యం ద్వారా మనకు తెలిసింది. టీలు తాగేవారిని టీజర్లు అంటారు. మరి కాఫీ తాగేవారిని కాఫిర్లు అందాం. (సభలో హర్షధ్వానాలు).

పైపద్యం శ్రీనాథుని సరస్వతీవర్ణన పద్యాన్ని తలపించి సమాసభూయిష్టంగా సాగినా ఆక్షరరమ్యత మనల్ని అలరిస్తుంది.

కందర్ప విశ్వనాథం: సినీనటుడు రావుగోపాలరావు మరణించి స్వర్గానికి వెళ్ళినప్పుడు అక్కడే ఉన్న గిరీశం (కన్యాశుల్కం) ఏమని స్వాగతం పలికి ఉంటాడు? ఒకపద్యంలో చెప్పండి.

శంకరనారాయణ: ఇప్పుడు రావు గోపాలరావు మన దగ్గరకు రాలేడు. మనం ఆయన దగ్గరకు వెళ్ళలేం. కాబట్టి అవధాని చెప్పిందే నిజం అని మనం నమ్మాలి.
(సభలో నవ్వులు)

అవధాని: రావు రావంచు అనుకొనినావు గాని
వచ్చినానంచు పలికినావయ్య నీవు
మాన్ లైటు కన్నను గొప్పది మూన్ లైటు
భవ్య నట గేయ రావు గోపాల రాయ.

చమత్కార పూరితమైన ప్రశ్నకు సరిపోయిన పద్యం.

ఈ అవధానంలో కొసమెరుపులాంటి ప్రశ్న మస్కట్ నుండి వచ్చిన ఎన్.ఆర్.ఐ. మదన్‌మోహన్ అడిగారు.

మదన్‌మోహన్: అవధానికి కంప్యూటర్‌కి గల అడ్వాంటేజస్ అండ్ డిసడ్వాంటేజస్ మీద పద్యం చెప్పండి.

శంకరనారాయణ: కంప్యూటర్‌కి అవధానం రాకపోవడం మనకు అడ్వాంటేజ్. అవధాని గారికి అవధానం రావడం మనకు డిసడ్వాంటేజ్.

అవధాని : ఎన్నగ కంప్యూటర్ అది
అన్నా! 'సృష్టించ' లేదు 'అసలు' ధరించున్
ఎన్నాన్రై మీరైనను
నన్నున్ గనుమయ్య ఇటుల 'అది' 'ఇది' పొసగున్.

విషయం స్టోర్ చేసి అడిగినప్పుడు చెప్పడమే కాదు, కొత్తదానిని ఎప్పటికప్పుడు సృష్టి చేయగలగడం నాలాటి అవధానుల గొప్పతనం, నన్ను చూడు అని వివరణ కూడ ఇచ్చారు.

స్త్రీలు స్థాపించిన సంస్థ కావడం వల్లనో, సంస్థ పేరు సౌందర్యలహరి ఐనందువల్లనో, స్త్రీల పాత్ర గురించీ, స్త్రీల సామర్థ్యం గురించీ స్త్రీ సౌందర్యం గురించీ ఎక్కువగా ప్రశ్నలు వేయడం జరిగింది. ఉద్దేశపూర్వకంగా కాకపోయినా మూడు గంటలూ ఆధునిక కవిత్వంలో భాగమైన స్త్రీవాదం ఫెమినిజం గురించి ఎక్కువగా చర్చ జరిగింది. 'స్త్రీలు లేనట్టి పురుషుల తీరదేది?' అని అవధాని ప్రశ్నించినపుడూ, 'అలరుపుత్రలో పొదిగిన అగ్ని పడతి' అని చెప్పినపుడూ, 'అమ్మలు సౌందర్యమ్ముల కొమ్మలు' పద్యం ద్వారానూ స్త్రీ ఔన్నత్యం చక్కగా ఆవిష్కరించబడింది. 'పూరతప: ప్రవిష్టలయి భారతి కొల్వగా వలెన్ ' అనే సందేశాత్మక పద్యంలో స్త్రీల బాధ్యత విశదీకరించబడింది.

పద్యంమీద ఆంధ్రులలో ఆసక్తి పెరగడానికి కారణం అవుతున్న అవధానాలను ఆంధ్రులు ఆహ్వానించి వినోదిస్తున్నారనడానికి, కళాభారతిలో సీటు దొరక్క వెనక్కి వెళ్ళిన వారి సంఖ్య కూర్చునే వారికంటే ఎక్కువగా ఉండడమే నిదర్శనం. పద్యాలు ఆశువుగా అలవోకగా చెప్పేసి, మళ్ళీ పద్యం అంతటినీ పదం మారకుండా ధారణ చేసిన తీరు అవధాని ప్రతిభకు నికషోపలం.

ఏమైనా పద్యంలో సంస్కృత సమాసాల గాఢతను సరళీకరించి, ఎంతో అభిమానంగా తమ సొంత ఆస్తిగా చూసుకుంటున్న ఆంధ్రులకు పద్యాన్ని మరింత తేటగా అందిస్తే అవధాని గారి ప్రతిభ అత్యద్భుతం అని సభలోని పెద్దలు పండితుల అభిప్రాయం.

సౌందర్యలహరి ఈ ఆశుకవితావిలాసం ద్వారా తొలి ప్రయత్నంలోనే ప్రజాభిమానం పొందింది. తమ సుదీర్ఘమైన అమెరికా పర్యటన నుండి అదేరోజు నగరానికి వచ్చిన సద్గురు శివానందమూర్తి గారు ముఖ్య అతిథిగా సంస్థను అభినందించారు. అవధానిగారిని సత్కరించారు. కళాభారతి నిర్మాత సి.ఎస్.ఎన్. రాజు గౌరవ అతిథిగా సాహిత్య కార్యక్రమాల విశిష్టతను వివరించారు. శ్రీమతి వల్లీ రామగోపాల్ అధ్యక్షత వహించారు.

విశాఖ నగరానికి చెందిన సంస్కృతీ మూర్తులు, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి, అవధాన సరస్వతి పేరాల భరతశర్మ, శ్రీ సుసర్ల గోపాలశాస్త్రి, పోలీసు డి.ఐ.జి. శ్రీ సీతారామారావులతో పాటు శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషను అధినేత రమణయ్య రాజా వంటి పెద్దలు ఆద్యంతమూ అవధానంలో పాల్గొని సంస్థనూ, అవధానినీ అభినందించడం ఆనందదాయకం.........

# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

**PEDIATRICS**

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**


## MOVED?

**IF YOU MOVED OR PLANNING TO MOVE, PLEASE LET US KNOW THE CHANGE OF ADDRESS. FOR EVERY TELUGU JYOTHI ISSUE WITH AN OLD ADDRESS POST OFFICE COLLECTS 50 CENTS FROM TFAS AND IT ADDS UP EACH MONTH.**

**Effective date:** ____________________

**Name** ______________________________

**New Address:**

**Street:** ______________________________

**City, State, Zip:** ______________________________

**Phone & Email:** ______________________________

**Old Address:**

**Street:** ______________________________

**City, State, Zip:** ______________________________

**Mail to: TFAS, C/O, Murali Kolli**
**23, Sagamore Avenue, Suffern, NY 10901**


# The Advantages of Professional Money Management

*Investment Consulting Services*

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's **Investment Consulting Services.** Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

*ViJAY GAVINI*
*Account Executive, Investments*

*(800) 347-5018* DEAN WITTER

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

# శ్రీ ముత్తుస్వామి దీక్షితులు

–ద్వారం లక్ష్మి, **Visakhapattanam, AP**

" వరవీణా మృదుపాణీ వనరుహ లోచను రాణీ
సురుచిర బంబరు వేణీ సురనుత కళ్యాణీ
నిరుపమ శుభ గుణ లోల నిరత జయ ప్రద శీల
వరదాప్రియ రంగనాయకి వాంఛిత ఫల దాయకి
సరసిజాసను జననీ జయ జయ జయ"

ప్రాచీనమైన ఈ మోహన రాగ గీతంలో వనరుహలోచనుడైన శ్రీ మహావిష్ణువుయొక్క రాణియైన శ్రీ మహాలక్ష్మి వీణావాదనం చేస్తూ సంగీతప్రియయై గోచరిస్తుంది.

సాంప్రదాయంగా మనలో మంగళ,శుక్రవారాలు లక్ష్మీదేవికి ప్రీతికరమైనవిగా భావన. అందులో శ్రావణమాసంలోని మంగళ,శుక్రవారాలు మరింత ప్రాధాన్యతను కల్గియున్నాయని మన పెద్దలు విశ్వసిస్తారు.

కర్ణాటక సంగీత త్రిమూర్తులలో రెండవవారైన శ్రీ ముత్తుస్వామి దీక్షితులు (క్రీ.శ.1775–1835) లక్ష్మీదేవిని తన కృతులలో కీర్తించి, ఆమె దయకు పాత్రుడైన వాగ్గేయకారుడు. శ్రీశ్రీ శంకర భగవత్పాదులు కనకధారాస్తోత్రంలో లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకున్న రీతిలోనే దీక్షితులవారికి తన సంగీతంలో ఆ తల్లి కరుణ పొందే అదృష్టం కలిగింది.

శ్రావణమాసం శ్రీ వరలక్ష్మీవ్రతాన్ని స్త్రీలంతా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ సమయంలో దీక్షితులవారు రచించిన శ్రీ లక్ష్మీకృతులను తలచుకుందాం.

ధనాభావం వల్ల చాలా ఇబ్బంది పడుతున్న సమయంలో దీక్షితులవారు లక్ష్మీదేవిని 'హిరణ్మయీం లక్ష్మీం సదా భజామి – హీన మానవాశ్రయం త్యజామి' అని కీర్తించారట. లక్ష్మీదేవి వెనువెంటనే దీక్షితులవారిని కటాక్షించిందని చెపుతారు.

లలిత రాగం – రూపకతాళం

పల్లవి : హిరణ్మయీం లక్ష్మీం సదా భజామి
హీన మానవాశ్రయం త్యజామి||

తాత్పర్యం: బంగారు మయమైన ఆ లక్ష్మీదేవినే సదా ఆశ్రయింతును, హీనులైన మానవుల ఆశ్రయాన్ని విడిచి పెట్టుచున్నాను.

అనుపల్లవి: చిరతర సంపత్ప్రదాం క్షీరాంబుధి తనయాం

మధ్యమకాల సాహిత్యం: హరివక్షఃస్థలాలయాం హరిణీం చరణ కిసలయాం
కరకమల ధృత కువలయాం మరకతమణిమయ వలయాం||

చరణం: శ్వేత ద్వీపవాసినీం శ్రీ కమలాంబికాం పరాం
భూత భవ్య విలాసినీం భూసుర పూజితాం వరాం
మాతరమబ్జ మాలినీం మాణిక్యాభరణ ధరాం సం–
గీత వాద్య వినోదినీం గిరిజాం తాం ఇందిరాం||

మధ్యమకాల సాహిత్యం:
శీతకిరణ నిభ వదనాం శ్రిత చింతామణి సదనాం
పీతవసనాం గురుగుహ మాతుల కాంతాం లలితాం||

ఈ కృతిలో 'సంగీత వాద్య వినోదినీం' అని లక్ష్మీదేవిని స్తుతించడం, 'గిరిజాం' 'లలితాం' అనే శబ్దాలతో కీర్తించడం ద్వారా 'లక్ష్మి–సరస్వతి–పార్వతి' దేవతామూర్తులను నామభేదమే గాని రూపభేదం లేని అద్వైతమూర్తులుగా చెప్పడం దీక్షితుల వారి ప్రత్యేకతలు.

బిలహరి రాగంలో 'కామాక్షీ వరలక్ష్మీ' అనే కృతి లక్ష్మి పార్వతులిద్దరికీ అన్వయిస్తున్నట్లు ప్రత్యేకశైలిలో ఉంది. ఈ కృతి లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రంలో 'కామాక్షీ' అని కూడా నామం ఉండడాన్ని స్మరణకు తెస్తుంది.

బిలహరి రాగం – ఆదితాళం

పల్లవి: కామాక్షీ వరలక్ష్మీ కమలాక్షి జయలక్ష్మి ||శ్రీ||

అనుపల్లవి: కామ జనక పూర్ణఫలే సకలే
కామితార్థప్రదాయిని శ్రీ ఫలే ||శ్రీ||

మధ్యమకాల
సాహిత్యం: కామకళే విమలే కరకమలే
కామకోటి బిలహరి నుత కమలే ||శ్రీ||

చరణం: దినకర కోటి ప్రకాశకాయే
దేదీప్యమాన దివ్యచ్ఛాయే
వనజాసనాది వందిత మాయే
వామదేవ పరబ్రహ్మజాం ||శ్రీ||

మధ్యమకాల సాహిత్యం:
మనన ధ్యాన ధ్యాతృధ్యేయ
మహనీయ సామ్రాజ్యప్రదాయే
సనక సనందనాది భిర్ధ్యేయే
సదయే సరస గురుగుహ సహాయే ||శ్రీ||

మంగళకైశిక రాగంలోని 'శ్రీభార్గవీ' కృతి మనకు 'లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం........' 'నిత్యం సా పద్మహస్తామమ వసతు గృహే సర్వమాంగళ్యయుక్తా.......' అనే స్తోత్రాలు రెండింటినీ గుర్తుచేస్తుంది.

మంగళకైశికి రాగం – మిశ్రజాతి ఏకతాళం

పల్లవి: శ్రీ భార్గవీ భద్రం మే దిశతు
శ్రీ భార్గవీ శ్రీరంగ ధామేశ్వరీ ||

అనుపల్లవి: సౌభాగ్యలక్ష్మీ సతతం మామవతు
సకల లోక జననీ విష్ణుమోహినీ ||

చరణం: మదన గురు మానినీ మమ మనసి తిష్ఠతు
మధుకర విజయ మంగళ కైశికాని వసతు||
సదన మధ్యే మహాలక్ష్మీ సదా విహరతు
సామజ హేమ కుంభ స్నాపితావిజయతు||

మధ్యమకాలసాహిత్యం:
పద నయనానన కరనళినీ
పరమ పురుష హరి ప్రణయినీ
వదన కమల గురుగుహ ధరణీ
వరనుత రంగనాథ రమణీ ||

' మంగళకైశికి ' అనే రాగనామాన్ని 'మధుకర విజయ మంగళ కైశికా' అని ప్రయోగించడం, లక్ష్మీదేవిని 'సౌభాగ్యలక్ష్మీ, విష్ణుమోహినీ, రంగనాథరమణీ' అని స్తుతించడం హృద్యం!

ఇక శ్రీ మహాలక్ష్మి మాధవుని హృదయపీఠంలో నివసిస్తుంది కనుక 'మాధవ మనోహరి' అనే రాగంలో ఒక కృతి రచించారు దీక్షితులు. 'క్షీరసాగర సుతే, వేదనుతే' అంటూ 'మహావిష్ణు వక్షఃస్థల వాసిని' లక్ష్మీదేవిని 'కరుణారసలహరి' గా స్తుతించారు.

మాధవ మనోహరి రాగం – ఆదితాళం

పల్లవి: మహాలక్ష్మీ కరుణారస లహరి
మామవ మాధవ మనోహరి ||

మధ్యమకాలసాహిత్యం:
మహావిష్ణు వక్షఃస్థల వాసిని
మహాదేవ గురుగుహ విశ్వాసిని
మహాపాప ప్రశమని మనోన్మణి
మార జనని మంగళ ప్రదాయిని ||

చరణం: క్షీర సాగర సుతే వేదనుతే
క్షితీశాది మహితే సురహితే
భారతీ రతీ శచీ పూజితే
భక్తి యుక్త మానస విరాజితే ||

మధ్యమకాలసాహిత్యం:
వారిజాసనాద్యమర వందితే
నారదాది ముని బృంద వందితే
నీరజాసనస్థే సుమనఃస్థే
సారస హస్తే సదా నమస్తే ||

'వరలక్ష్మి ' దేవి రూపంలో స్తుతిస్తున్న కృతులు దీక్షితుల వారి ఆచారపరాయణత్వాన్ని తెలియజేస్తాయి. శ్రీరాగంలో 'శ్రీ వరలక్ష్మి నమస్తుభ్యం' కృతి ముఖ్యంగా ప్రతియింటా దక్షిణ భారతదేశంలో స్త్రీలు పాడుకొనే కృతి.

శ్రీరాగం – రూపకతాళం

పల్లవి: శ్రీ వరలక్ష్మి నమస్తుభ్యం వసుప్రదే
శ్రీ సారస పదే రసపదే సపదే పదే పదే ||శ్రీ||

అనుపల్లవి: భావజ జనక ప్రాణవల్లభే సువర్ణాభే
భానుకోటి సమాన ప్రభే భక్త సులభే

మధ్యమకాలసాహిత్యం:
సేవక జనపాలిన్యై శ్రిత పంకజమాలిన్యై
కేవల గుణ శాలిన్యై కేశవ హృత్కేళిన్యై ||శ్రీ||

చరణం: శ్రావణ పౌర్ణమీ పూర్వస్థ శుక్రవారే
చారుమతీ ప్రభృతిభిః పూజితాకారే
దేవాది నుత గురుగుహ సమర్పిత మణిమయహారే
దీనజన సంరక్షణ నిపుణ కనకధారే

మధ్యమకాలసాహిత్యం:
భావనాభేద చతురే భారతీ సన్నుతవరే
కైవల్య వితరణపరే కాంక్షిత ఫలప్రదకరే ||శ్రీ||

'సారసపదే
రసపదే
సపదే
పదే' వంటి గోపుచ్ఛయతి, శ్రావణమాసంలో పూర్ణిమకు ముందువచ్చే శుక్రవారం రోజున ఆచారంగా చేసే 'వరలక్ష్మీవ్రతం'– ఆ వ్రతం చేయడానికి గల కథావృత్తాంతం, ఆ చారుమతీ దేవి ఒనరించినట్టే వ్రతమాచరించి, ఆశ్రయించిన వారికి సర్వ సౌభాగ్యాలు చేకూర్చే వరలక్ష్మీదేవికి 'శ్రీ' రాగంలో కృతి రచించడం దీక్షితులవారి భక్తి విశ్వాసాలకు, ప్రతిభకు తార్కాణం. సంగీతపరంగా శుభమొసగే 'శ్రీ' రాగాన్ని, శ్రీ అంటే లక్ష్మిగా సాహిత్యపరంగా కూడా అర్థవంతంగా తీసుకుని లక్ష్మీస్తుతి కావించడం ముదావహం!

ఇటువంటిదే సౌరాష్ట్ర రాగంలోని 'వరలక్ష్మీం భజరే మానస' కృతి ఐశ్వర్యప్రదాయిని గా ప్రపంచానికే జననిగా లక్ష్మీదేవిని కీర్తించారిందులో.

సౌరాష్ట్రరాగం – ఆదితాళం

పల్లవి: వరలక్ష్మీం భజరే మానస
వాంఛితార్థ ఫలప్రదాం వనజపదాం||

సమిష్టిచరణం: చరాచరాత్మక ప్రపంచ జననీం
సౌరాష్ట్ర దేశపతి నుత ధనినీం
నిరామయ మహావిష్ణు మానినీం
నిరంజనీం నిఖిలాఘభంజనీం ||

మధ్యమకాలసాహిత్యం:
సురార్చిత పదాంబుజ వికాసినీం
నిరాలంబ మానసోల్లాసినీం
మురారి వక్షఃస్థల నివాసినీం
పురారి గురుగుహ చిద్విలాసినీం||

శ్రీ శంకర భగవత్పాదులు ప్రవచించనట్లు ఎవరు లక్ష్మీదేవిని స్తుతిస్తారో వారు విద్వాంసులకే భావితాశయులై గుణాధికులై అత్యంత భాగ్యశాలులవుతారని కనకధారాస్తోత్రం చెబుతున్నది.

'స్తువంతి యే స్తుతిభిరమూభిరన్వహం
త్రయీమయీం త్రిభువన మాతరం రమామ్
గుణాధికా గురుతర భాగ్యభాగినో
భవంతి తే భువి బుధ భావితాశయాః'

తనకు దైవదత్తంగా లభించిన సంగీతవిద్యతో పాటు, ఎన్నో శాస్త్రాల్లో పండితుడైన దీక్షితులవారు లక్ష్మి, సరస్వతి, పార్వతుల ముద్దుబిడ్డ, చిరస్థాయిగా నిలచిన 'కీర్తిధనాన్ని' సంపాదించిన భాగ్యశాలి...........

## మధుర స్మృతులు

తిరిగావు, తిరిగావు, జీవిత అంత్యదశదాక –
ఆ పనీ ఈ పనీ అని
వాళ్ళకు వీళ్ళకు చెయ్యాలని
అక్కడక్కడకి వెళ్ళాలని, వెళ్ళావు.

తిరగలేనితనం, నీరసం ఆవహించినప్పుడు
ఎవరు నావారు? ఏది నాది? అని నీరుకారిపోయి
దుఃఖాశ్రువులు విడవకు.

తపన ఆపు, తియ్యతియ్యని, తరగని మధురస్మృతులు
నెమరువేసుకుని, ఆనందంగా, ఆదర్శంగా ఉండు.

తెలతెలవారేటప్పటికి, సూర్యోదయపు వెలుగులు వచ్చి
చీకటిని దూరంచేసినట్లు
నీలో జ్ఞానకిరణం వెలిగి, అజ్ఞానతిమిరం తొలగి
వెలుగులు జిమ్ముతాయి!
తియ్య తియ్యని పాటలు పాడాలి!
మధురమైన కవితలు వ్రాయాలి!

– రాజ్యలక్ష్మి రంగారావు
Madras, India

# Arudra's Poems

*Translation by Pemmaraju Venugopala Rao*

*[ From " Maze of Images" , Selected poems by Arudra, Edited by P.V.Rao and published by Telugu Association of North America 1993]*

## ముచ్చటైన విందు

హిమం కరిగి తమం తొలగి
సుమం నేడు విరిసెను
సుమం విరిసి సుఖం మెరిసి
శుభం ఇదే వెలసెను.
చిరునవ్వులు చిందుతోంది.
చేదు చేదు పువ్వు
సొగసు కోర్కె రేపుతోంది
పగరు వగల కాయ
చల్లని చవులూరించెను
పుల్లనైన పండు
మూడు రుచులు కలగలుపే
ముచ్చటైన విందు

## Delightful Feast

Snow melts, laziness disappears
Flowers bloom today.
A flower blooms
Happiness shines
Prosperity descends.
Bitter-tasting flower
Flashes little smiles.
Raw and tender fruit
Promotes romance and desire.
Sour and sweet fruit
Waters the mouth.
Mixture of three tastes
Delightful feast.

## మనిషి–ఆడమనిషి

ఎవర్రా నువ్వు?
ఏమనుకుంటున్నావు నన్ను?
దానంగా నన్ను నేను నీ కిచ్చుకుంటే
దీనత్వం హీనత్వం అంటగడుతున్నావు నాకు
నీ తల్లిని నీ చెల్లిని
నీ అక్కను నీ అత్తను
నీ కూతుర్ని నీ కోడల్ని
నీ పళ్ళెంలో వడ్డించే పెళ్ళాన్ని
నీ దూకుడు దౌడు అరికట్టే కళ్లాన్ని
నీ బ్రతుకింటి వీధి తలుపు గొళ్ళాన్ని
నిత్యం విశ్వసించే విశ్వాసాన్ని నేను
నీ జీవితాంకం ప్రథమాశ్వాసాన్ని నేను
తల్లి లేకుండా నీ అంతటు నువ్వు పుట్టావా?
ఎల్ల లేకుండా ఎనిమిది దిక్కులూ మెట్టావా?
కల్లకో ఎల్ల ఉంటుంది
ఎల్లకో గురుతు ఉంటుంది
ఎల్లవేళలా ఎల్లను నేను
ఎల్లమ్మల ఎల్లమ్మను నేను
తల్లి భూమిని తల్లి చెట్టుని
తల్లి విత్తును తల్లి మిత్తును
నిన్ను కన్నాను కట్టుకొన్నాను
నిన్ను పెంచాను నీ తోటికి కట్టు బెట్టాను
నీ ఊడల్ని చూస్తున్నాను ఉప్పొంగిపోతున్నాను
నిన్ను నాలో రంగరిస్తున్నాను కుంగి పోతున్నాను
ఎక్కడ మొదలెట్టను మన పరస్పర గాథ
ఎలా వర్ణించను నా శాశ్వత బాధ!
నాలోంచి నేను బయటికొచ్చి
నన్ను నేను చూసుకొంటున్నప్పుడు
నాకన్నెవరో నేనెవరో
నాలో తడిచిన యుగాల నానా పురాణ గాథలు
నాచుట్టూ ఊరేగుతాయి రేగుతాయి
నేను లేకుండా నువ్వు మొలకెత్తలేవు
నేను మేను నీవు నారేవు

నిజం మన తావు.

### Man - Woman

Hi, there, Who are You?
Who do you think I am?
I gave myself to you out of charity
And you say I am wretched and deprived.
I am your mother, your sister.,
Your daughter and daughter-in-law
Yes, your mother-in-law too.
I am the wife
That serves bread in your plate everyday.
I am the reins that control your aggression
I am the chain that locks the doorway
of your life's mansion.
I am the faithfulness that you breath everyday.
I am the prologue in the first act of your life.
You think you are born without your mother!!
With no boundaries, you can wander!
Every lie has a boundary
Every boundary has a marker
Always and anytime I am the boundary.
Mother of all the mothers
Mother earth, mother tree
Mother seed, mother death.
I gave birth to you and I kept you
I brought up and I joined your partner to you
O, I look at your roots and feel exultant
I absorb your Self in me and carry you heavily
Where shall I begin our mutual story
How shall I describe my eternal suffering.
Coming out of myself, all by myself,
I stare at myself.
Who am I? Who else is there?
Those events of ancient ages
That happened inside me
Pervade and dance around me.
Without me you cannot germinate
I am the body, you are my tomorrow

Truth is our abode.

### ఆంధ్రత్వ హోలోగ్రాఫ్

నాతోపాటు సత్యం శివం సుందరాలను
నార్త్ అమెరికాకి తీసుకువద్దాం అనుకున్నాను
కబీర్ దోహాలతో, వేమన పద్యాలతో
గురజాడ ముత్యాల సరాలతో ముస్తాబుచేసి
నేను విశ్వసించే విశ్వమయ ధర్మానికి
వీసా తీసుకో బోయేను.

దేవుడికయినాసరే తప్పనిసరిగా
మూడుపాస్‌పోర్టుసైజు ఫొటోలు
ముక్తసరిగా బయోడేటా ట్రిప్లికేట్లలో
దాఖలు చేసుకోమన్నారు దఫ్తర్ ఆఫీసర్లు

నిర్గుణానికి, నిరాకారానికి, నిరామయానికి
నిజమయిన ఫొటో యెక్కడనుండి పట్టుకురాగలను?
ససేమిరా వీల్లేదన్నారు సాహేబులోగులు!
బొమ్మ చూపించక పోతే నమ్మలేమన్నారు

చేతకాని సర్జను స్పేరుపార్టులు అతికించిన
శరీరంలాంటి ఆకారాన్ని చూపెట్టి తీరాలన్నారు
రిజిష్టర్డు బాబాల కవుంటర్ సంతకాలతో
లైసెన్సుడు స్వాములవార్ల సర్టిఫికేట్లతో!
పరస్పర విరుద్ధమైన పదిశ్లోకాల ముక్కలతో
పడికట్టు వేదాంతపు పారిభాషిక పదాలతో
దేముడ్ని దిగుమతి చేసుకోవాలట!
ఎంత సామ్రాజ్యవాద దేశమైనా
సర్వాంతర్యామి ఉంటే
ఇక్కడ సాక్షాత్కరించకపోడు!!

దైవాన్ని దర్శించాలని గాలిస్తున్నాను
దూరాన్ని కాలంతో కొలిచే దేశంలో
పుణ్యాన్ని క్రెడిట్‌కార్డు మీద అమ్మేకాలంలో
దేవాలయాలకు లోటులేని సీమలో

విరాళాలకు వెనుకాడని భూమిలో
ఏడుకొండల వెంకన్న ఏరోప్లేనులో వచ్చి
పిట్సుబర్గులో బ్రాంచాఫీసు పెట్టాడట!

ఇక్కడ దేవుని లివింగురూములో
వాల్ టు వాల్ తివాసీ --
సెంట్రల్ హీటింగ్, పెయిడ్ పార్కింగ్
షరా మామ్మూలు--
మామ్మూళ్ళు నగదు బేరం, అరువు లేదు
హ్యూస్టన్ మీనాక్షి, చికాగో రామయ్యా
పోకనోస్ రాజరాజేశ్వరి, న్యూయార్కు పుళ్ళయ్యార్
గ్రీన్‌కార్డు దేవతలు, ఎన్నారై వరాలు!!
కౌంటీకో దేవత ఖచ్చితంగా వెలయక తప్పదు
ఎల్‌ఏ లో స్వామి ఎంతకరుణామయుడంటే
ఖర్చులు పెట్టుకుంటే చాలు, గుళ్ళోకాదు
మీ యింటికి వచ్చి పెళ్ళి చేసుకుంటాడు!!

యుగే, యుగే అవతరించే మహానుభావుడు
జగే, జగే గోచరించకపోతాడా అనుకున్నాను
కనబడి కనబడనట్టు అగుపించేడు
ఎంపైర్ స్టేటు బిల్డింగులో ఎవ్వరికీ కనబడని
ఇంకో అంతస్థులో ఉనికి --
అక్కడకు వెళ్ళే లిఫ్టు అందరూ ఎక్కలేరు
ఆచార్యస్వాములే ఆపరేట్ చేస్తారట!

సంక్షేమానికి ఎస్కలేటర్
మోక్షానికి ఎలివేటర్
భగవంతుడిక్కడ బడా,బడా పెట్టుబడిదారుడు
భలే, భలే కిల్లాడి క్రూరుడు
భోలెడంత సేవ చేయించుకుని
వేలెడంత బోనసు యిచ్చే
భయంకర దయామయుడు!

దైవత్వాన్ని చూద్దాం ఇక్కడ చాలా గగనం కాబట్టి
మానవత్వాన్ని చూద్దాం మంచిదనుకున్నాను --
అమెరికాలో నేను మళ్ళీ, మళ్ళీ చూడాలనుకున్న
కొన్ని కొన్ని ప్రదేశాలలో మాత్రం --
కొద్ది సేపు కనబడింది హద్దులేని మానవత్వం --

వాషింగ్టనులోని వియత్నాంవీరుల
మూకుమ్మడి సమాధులముందు
తమతమ ప్రియతముల సీరియల్ నంబర్లుముందు
పుష్పగుచ్ఛాలుపెట్టి బాష్పధారలలో ఈదులాడే
బంధువర్గం రోదనలలో
కనబడింది నాకు మానవత్వం --
ఫిలడెల్ఫియాలో చిట్లినగంట
ఆర్లింగ్టనులో ఆరని మంట
మార్టిన్ లూథర్ కింగ్ మరణించినచోట
నయాగరా జలపాతంహోరులో
నాచెవిలో గుసగుసలాడిన ఇంద్రధనస్సు రంగుల్లో
కనబడిన మానవత్వం, తెలుగువాళ్ళ
ఒళ్ళంతా కమ్ముకుని ఉంటుంది --

గుండెల్లో ఒకమూల దాక్కుని ఉంటుంది --
వారానికైదు రోజులు పాటుబడే బానిసలు
సోమవారం తెలతెలవారుతుండగా
సోమరితనాన్ని డీప్‌ఫ్రీజ్‌లో పడేసి
శుక్రవారం నల్లవారు ఝామపుడు
నిశ్చింతను డీఫ్రాష్టు చేసుకునే బతుకులు
శాస్త్రజ్ఞులు, డాక్టర్లు, మేధావులు, సంస్కారులు
భగవంతుని డిస్నీలాండులో
దారితప్పిన మహానుభావులు!!
ఇండియాలో పండుగలనిక్కడ ఖచ్చితంగా
పాటించే ఆచారవంతులు
శ్రీరామనవమి, కృష్ణాష్టమి, ఏదయినాసరే
శనాదివారాల్లోనే రప్పిస్తాయి ఇక్కడి పంచాంగాలు!
ఇక్కడ ఎవడి దేవుడు వాళ్ళబేసిమెంటులోనే
ఉంటాడని తెలుసుకోవాలి!
ఎవరి ధర్మం వాళ్ళసెంటిమెంటులోనే
ఉంటుందని తెలుసుకోవాలి!
గుండెల్లోలేని భక్తి గుడికడితే వస్తుందా!
మనిషిలోలేని దేముడు మందిరంలో ఉంటాడా!

పరస్పర విరుద్ధమైన రెండు సంస్కృతుల మధ్య
నలుగుతున్నా సరే భాస్వంతంగా ఉంటుంది
పుట్టి పెరిగిన కల్చరు, పెంచుకున్న మంచితనం

పూర్ణమిదః పూర్ణమిదం
పూర్ణాత్పూర్ణమిదచ్యతే!
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణమేవావశిష్యతే!!

''పూర్ణమది పుర్ణమిదియుం
బూర్ణంబగు దానివలన బూర్ణము పొడమున్
బూర్ణమగు దానిదేయగు
పూర్ణముఁగొని, మిగులుచుండు పూర్ణమెయెందున్''

దైవత్వం పరిపూర్ణం,
మానవత్వం పరిపూర్ణం
తెలుగుతనం పరిపూర్ణం
వెలుగు ధనం పరిపూర్ణం
తెలుగు తనానికి తెలుగుతనం కలిపితే
తెలుగు తనమే పెరుగుతుంది --
తెలుగు తనంనుండి తెలుగు తనాన్ని తొలగించినా
తెలుగు తనమే మిగులుతుంది!
తెలుగు జీవితం
సత్యం శివం సుందరం!!!

## Holograph of Andhra

Truth, Consciousness and Beauty
Thought of bringing along with me
When I came to North America.
With Kabir's lyrics, Vemana's poems
Gurjada's strands of literary pearls,
Decorated the all-pervading Truth
and went to get a Visa for It.

Even God has to submit
Three passport size photographs
With condensed bio-data in triplicate
Declared the officers in charge.

Where can I find a photograph for
The Unqualified, Formless and Pure?
The Sahebs refused to compromise.
No photograph no proof of existencce.

Must have the picture of a human shape
Even if it is put togehter with spare parts
Collected by an inexperienced surgeon,
With forms countersigned by registered agents
With certificates from licensed officers.
Singing hymns with conflicting meanings

Flashing technical jargon of Vedantic themes
We have to import divinity into this land!
Even in an imperialistic land
If the all-pervading one exits
He shall not fail to manifest!!

Desperately I am seeking audience with God
In a land where distance is measured in time
*Punyam* can be purchased with credit card
Where temples are many to visit
Donations are given with no hesitation
Lord of the seven hills, Venkanna ,
Arrived on an aeroplane and opened,
It seems, a branch office at Pittsburgh.

In His living room here wall to wall carpet
Central heating, paid parking
Everything as usual --
All the usuals on cash only, no credit.
Houston Meenakshi, Chicago Ramayya
Poconos Rajarajeswari, New York Pullayyar
Greencard deities, NRI boons!!
Every county can boast of its own god
So compassionate is god in LA
You can celebrate his wedding at your home,
Not in a temple, if expenses are paid!!

The great being that reincarnates every age
Must appear at any and every place I thought.
Now he appears and now he disappears.
In a floor that is not accessible to everyone
Resides in the Empire State building.
Not every one can get on to the elevator
Operated only by the ordained swamis.

Escalator for protection
Elevator for salvation
God is a Big capitalist.
Mischevous and cruel
Asking unlimited service
Offers limited bonus
Fearful compassionate god!

Since it is impossible to approach the divinity
I thought it is better to search for humanity
In places which I wanted to visit again --
Only in a few spots in America
Boundless humanity appeared for a while --

In Washington in front of Veitnam memorial
In the cries and sighs of groups of relatives,
Facing the serial numbers of their loved ones
Offering bouquets of flowers
And swimming in streams of tears,
I saw humanity --

The cracked bell in Philadelphia
The eternal flame in Arlington
Where Martin Luther King died
In the sounds of the Niagara Falls
That whispered in my ear
In the colors of the rainbow
Humanity that I witnessed
Enveloped the Telugu people
All over their bodies --
Hidden in a corner in their hearts --

Five days a week they are working slaves
As the dawn breaks on Monday morning
Laziness is placed in deep freeze
As the night starts on Friday
Peace and calm are defrosted
Scientists, Doctors, Intellectuals and Reformers
They are lost in God's Disneyland
They are great ones!!

Orthodox followers who obesrve
India's festivals with fastidious reserve.
*Srirama navami, Krishnaashtami* - anyday
Calenders can fix them on a weekend day
One must know every body has their god
In their own basement.
One must know every one's duty is rooted
In their own sentiment.
Can building a temple give
Devotion that is not in the heart?
God who is not present in the Man,
Can He be found inside a temple?
Even when confronted
By two mutually opposite cultures,
Culture that comes with birth and upbringing
Good Nature that is nurtured in time
Flourish and prosper .

*Purnamidah, Purnamidam*
*Purnatpurna midachyathe!*
*Purnasya purnamadaya*
*Purnamevava sishyateh!!*
This is perfect, That is perfect
The perfect generates the perfect
The prefect has the perfect
Perfect remains when perfect is removed.
Divinity is perfection
Humanity is perfection
Teluguness is perfection
Brightness is perfection
Addition of Teluguness

Increases Teluguness
Subtracting Teluguness from Teluguness
Leaves only Teluguness
The Telugu Life is
The Truth, the Consciousness and the Beauty.

## జోస్యం

పువ్వుల్ని తుంచే వాళ్ళకి
పుణ్యం జమ కడతావు
నవ్వులు పంచే వాళ్లని
నవ్వు ఖైదులో పెడతావు
బద్దలు కాబోతున్న అగ్నిపర్వతం మీద
బాలీసు కానుకొని పరి పాలిస్తున్నావు
బడుగుపేదల రక్తంమడుగు బడబాలనం
ఉడుకెత్తే లావా నిన్ను ఊడ్చిపారేస్తోంది.
ముళ్ళకి మృదుత్వం నేర్పేవాళ్ళు
ముందు ముందు రాబోతున్నారు
ముష్కరులూ తస్కరులూ లేని లోకం
ముందడుగు వేస్తూ వస్తోంది! మూర్ఖుడా! చావు!

## Prediction

Those who pluck away flowers
Receive credit of *punyam*
Those who spread smiles
Are confined in prisons
On a volcano about to explode
Reclining on a cushion
You rule the world around
The primeval fire from beneath
The blood bath of the poor and the meak
Shall boil and spill the lava
That will drown and destroy you.
They who can teach tenderness to thorns
Are certain to arrive in the future.
World, devoid of thieves and trouble-makers,
Is on its way approaching.
O, Ignoramus, death to you!

## ఆశ

ఉరుముతున్న కవిత్వం
కురుస్తుంది పిడుగులు
ఊరేగే ఉద్యమం
చేరుతుంది గమ్యం
కత్తులు నూరుతున్నా కవిత
మెత్తగానే వుండవచ్చు
నెత్తుటి కందుగానే ఎప్పుడూ
కొత్త తరం జనించక తప్పదు
పువ్వులు కలలోకూడా
నవ్వలేవు విషపునవ్వులు
జవ్వనం మంచికి నడుం కడితే
ఎవ్వరూ మూయలేరు తలుపులు
నిన్నలో బ్రతుకుతున్న వాళ్ళు
ఎన్నడూ వినరు వర్తమానం
రేపుకోసం తపించే వాళ్ళు
చూపిస్తారు కొత్త ద్వారం

## Hope

Thundering Poetry
Can rain bolts.
Parading Movement
Can approach destination.
Even when sharpening its sword
Poetry can look soft and smooth.
New generations always rise
From drops of fresh blood.
Flowers cannot flash
Even in their dreams
Crooked and sarcastic smiles.
If youth joins goodness
Nobody can close the doors.
Those who live in the Yesterday
Never hear of the Present day.
Those who crave for tomorrow
Open the new door ways.



# NU DESIGNS

*"where creativity blooms"*
Parsippany, NJ
**(973) 884-0885**



## *Professional Decorating Service for Weddings, Parties & Special Events*

**■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches**
**■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces**
**■ Hall decorations ■ Wedding garlands**
**■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations**

❑ ***Banquet Hall Facilities, Catering** with Unbeatable Wedding Mandap & Reception Package* ❑
❖❖❖❖❖❖❖❖❖❖❖❖

****** *Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries* *****

**"Unique Parties, Plus..."** Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

*Experienced Designer & Decorator to guide you in making your special event, really Special!*
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.

03980499




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# దొంగ బతుకు

'న్యూజెర్సీ' కథల పోటీలో ఉత్తమంగా ఎంపికై రూ.1000లు బహుమతి గెలుచుకున్న కథ

సింహప్రసాద్

ఆకాశం గుండె బ్రద్దలైనట్టు కుంభవృష్టిగా కురుస్తోంది వర్షం. మనుషుల మనస్సుల్ని శుద్ధి చేయాలన్న దీక్షతో కాబోలు కసికసిగా కురుస్తోంది.

"గాలివాన పట్టిందా ఏంట్రా భగమంతుడా" రొయ్యల చెరువు గట్టుమీదున్న చిన్న పాకలోంచి బిక్కుబిక్కుమని బయటికి చూస్తూ అనుకున్నాడు వెంకన్న.

రెండ్రోజుల్నుంచి వర్షం విడవకుండా కురుస్తోంది. గాలి వుధృతంగా వీస్తూ పాకని కుదిపేస్తోంది. ఈడ్చి కొడుతోన్న చలిగాలిని తట్టుకోవడానికి గోనెపట్టాని కప్పుకుని చుట్ట వెలిగించాడు. కడుపులో ఎలుకలు పరుగులు పెడుతున్నాయి. రొయ్యల చెరువుకి కాపలా కాస్తూ పాకలో పడుంటే తనకి ఇంటి దగ్గర్నుంచి భార్యో, కొడుకో అన్నంమూట తెస్తుంటారు. కానివాళ వర్ష తీవ్రత ఎక్కువగా వుండటం వల్ల కాబోలు ఎవరూ రాలేదు.

అయినా ఆకలి గురించీ అది తీరేమార్గం గురించీ ఆలోచించడం లేదు వెంకన్న

చెరువులో పంటకొచ్చిన రొయ్యలున్నాయి. నాలుగైదురోజుల్లో పట్టి అమ్మెయ్యాలని రాయుడుగారు చూస్తున్నారు. అటువంటి సమయంలో ఆదేపనిగా కురుస్తోంది వర్షం. వర్షం వల్ల చెరువులో ఉప్పదనం తగ్గి రొయ్య లెక్కడ తేలిపోతాయోనని బాధగా వుందతడికి. ఇలాగే మరి రెండ్రోజులు వర్షం కురిస్తే గట్లు తెగి మునుపచ్చి ఆ ప్రాంతమంతా ఏకఖండమైపోతే చేతికందిన లక్షలపంట నేలాలిపోతుందేమోనని భయంగా వుందతడికి.

"అంతర్వేది నర్సింహసామీ! ఈ చెరువునీ రొయ్యల్నీ సల్లగా కాపాడు తండ్రీ" చేతులు జోడించి ప్రార్థించాడు.

వురుము వురిమింది. అతడి ఒళ్ళు గగుర్పొడిచింది. ఎక్కడో పిడుగు పడింది. అతడి గుండెలు గుభిల్లుమన్నాయి.

"బ్రహ్మంగారన్నట్టు ప్రళయం వచ్చేత్తదా ఏంట్రా దేవుడా" అనుకున్నాడు.

భార్యా, బిడ్డలు గుర్తొచ్చారు. ఇంటికప్పు నేయించని సంగతి గుర్తొచ్చింది. "గుడిసెలో వర్షం కురిసేస్తోందో ఏవో. ఏ అవస్థలు పడతున్నారో ఏవో! ఓపాలి సూసొత్తే బావుణ్ణు..." అనుకున్నాడు. కాని చెరువు వదిలెళ్ళడానికి మనస్కరించలేదు.

ఏ గట్టో తెగితే, దొంగలొచ్చి వలవేస్తే యజమానికి చాలా నష్టం వస్తుందని భయపడ్డాడు. తనని నమ్మి కాపలాని పెట్టుకున్నందున త్రికరణశుద్ధిగా ఆ పనిచెయ్యడం తన బాధ్యతనుకున్నాడు. పైగా చెరువులో ఈ ప్రక్క రెండెకరాలూ ఇవ్వడు రాయుడిదైనా ఒకప్పుడు తనదేకదా అనుకున్నాడు. ఆబంధం దృష్ట్యానైనా చెరువుని అంటిపెట్టుకుందాలనుకున్నాడు వెంకన్న.

గతం గుర్తొచ్చింది

రెండేళ్ళ క్రితం వరకూ తనూ చిన్నకారురైతే. కుటుంబమంతా ఆరుగాలం కష్టించి పండించేవాళ్ళు. తనొప్పుకోలేదు.

ఆయన చెరువు తవ్వి రొయ్యలు పండించి లక్షలార్జిస్తోంటే. తను వరి నాటి 'ఉప్ప' పండించాడు. తనూ చెరువు తవ్వకపోతే మనుగడ వుండదని గ్రహించక తప్పలేదు. అప్పుకోసం చెప్పులరిగేలా తిరిగాడు. అప్పు పుట్టలేదు. రాయుడుగారే పుట్టనివ్వలేదంటారు కొందరు. అంతేకి పొలం అమ్మేద్దామని బేరంపెట్టినా రాయుడిగారికి భయపడి ఒక్కరూ ముందుకి రాలేదు.

మరి గత్యంతరం లేక రాయుడిగార్నే బ్రతిమాలి అమ్మాల్సిన దౌర్భాగ్యస్థితి దాపురించింది. ఎకరం లక్ష చేసే పొలాన్ని యాభైవేలకి కొనేసి కలిపేసుకున్నారు. పొలం సొమ్ము అప్పు వడ్డీలకి సరిపోయింది. పంటపొలం రొయ్యల చెరువుగామారిపోయింది. రైతు కూలీగా మారిపోకతప్పిందికాదు.

నిట్టూర్చాడు వెంకన్న.

రాయుడుగారు రొయ్యల చెరువు తవ్వకుండా వుంటే తన పొలంలో పంట చక్కగా పండేది. ఈ సరికి అప్పులీర్చేసేవాడు కూడా. చేతికందొచ్చిన కొడుకులు రెండెకరాల్ని నాలుగెకరాలు చేసేవారేమో కూడా. ప్చ్. అంతా మంత్రంవేసినట్లు మాయమైపోయింది. సరైన కూలి కూడా దొరకని స్థితి దాపురించింది. రొయ్యల చెరువుల ఆసాములు రెండుచేతుల్తో లాభాలార్జిస్తోంటే చిన్నాచితకా రైతులూ కూలీలూ కూలి దొరక్క అలమటిస్తున్నారు. ముందు ముందు ఇంకా ఏం కామందో!

ప్రక్క చెరువు కావలామనిషి రాములు ఆయస్తూ వచ్చాడు. చేతిలో తాటాకు గొడుగున్నా నిలువునా తడిసిపోయాడు.

"లెగరా ఎంకన్నా ఎల్లిపోదాం రా"

"చెరువు వొదిలి రాన్రా. అసలే దొంగనాయళ్ళెక్కువై పోయారు. నాలుక్కేజీలట్టుకుపోతే ఎయ్యి రూపాయిలకి కాళ్ళొచ్చేసినట్టే"

"సత్తేరానీరా. ఇక్కడే వుంటే ఈ సరికి సచ్చిన్నా సత్తాం వరదలో కొట్టుకుపోతాం. నావెల్లిపోతన్నాను నీ ఇట్టం మరి"

వెంకన్న జవాబివ్వలేదు. అతడెళ్ళిపోయాడు.

గాలీ వానా మరింత అధికమయ్యాయి.

రాముల్తోబాటు వెళ్ళిపోవాల్సిందేమో! ఇల్లెలా వుందో ఏమో! గుడిసెకప్పుగాని జారిపోలేదు కదా?!

గుండె ఝల్లుమంది

కప్పు బాటుచెయ్యాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా డబ్బు సర్దుబాటు గాక వూరుకుండిపోయాడు. ఖర్మకాని కప్పకూలిపోతే పొలంలానే ఇల్లు కూడా...!

మరి నిలవలేకపోయాడు వెంకన్న. ఒక్కసారి గుడిసెలావుందో చూసి రెండు మెతుకులు నోట్లో వేసుకుని ఇక్కడున్నట్టుగా రావాలని బయల్దేరాడు. త్రోసేస్తోన్న గాలిని లెక్కచెయ్యకుండా వడివడిగా అడుగులేశాడు వూరివైపు.

మేడమీద గదిలో కిటికీ ప్రక్కన కూర్చుని వేడివేడి పకోడీలు తింటూ భార్యతో కబుర్లు చెబుతూ బయటికి చూస్తోన్న రాయుడి దృష్టిలో పడ్డాడు వెంకన్న. వుప్పెత్తున కోపం పొంగి వచ్చేసిందొక్కసారే.

"ఒరేయ్ – వెంకన్నని ఈడ్చుకురండ్రా"

అయిదు నిమిషాల్లో లాక్కొచ్చారతణ్ణి.

నిలువునా తడిసి ముద్దై బిక్కుబిక్కుమంటూ రాయుడిగారి మేడలోకి ప్రవేశించాడు వెంకన్న.

"ఏరా దొంగనాయాల. నువ్వెంతో మంచోడివని నమ్మి పదెకరాల రొయ్యల చెరువుని నీ చేతిలో పెడితే చెరువుని గాలికొదిలి పెళ్ళాం పక్కలో వెచ్చగా పడుకుంట్రావుట్రా లమ్డీకొడకా" రౌద్రులయ్యాడు రాయుడు.

"రామ రామ ఇప్పుడే గుడిసె కప్పెలాగుందోనని వచ్చేనండి..."

"నోర్ముయ్యరా. నీ పక్క వివయాలు నాదగ్గర కాదు. నిన్న రాత్రి మూడుకేజీల రొయ్యలు దొబ్బి అమ్మేనా లేదా? ఎవడబ్బ సొమ్మనుకున్నావురా వుండాకోర్"

"మా అయ్యతోడు – నేనట్టాటోణ్ణి కానండి..."

"దొంగతనం చేసిందిగాక అబద్ధాలొకటా. ఒరేయ్ వాణ్ణి స్తంభానికి కట్టెయ్యండ్రా. తాటవొలిస్తే గాని నిజం చెప్పడు"

"నేను దొంగని కానండి. నా పేణాలైనా ఇత్తాను గాని దొంగనవనూకండి" బాధతో సుళ్ళుతిరుగుతూ కాళ్ళమీద పడడాడు.

"ఛీ– నీయమ్మ!" అంటూ చెప్పుకాలితో తన్నారు. ఎగిరెళ్ళి పడ్డాడు వెంకన్న. రాయుడిగారి భార్యా, నౌకర్లూ మౌన ప్రేక్షకుల్లా గుడ్లప్పగించి చూస్తుండిపోయారు.

"అమ్మా– మీరైనా చెప్పండమ్మా నేను దొంగని కాదు. నమ్మిన భూమ్మీదా తినే అన్నంమీదా ఒట్టేసి సెబుతున్నాను. నన్నుతట్టండి కొట్టండి నంపండి కాని దొంగనవకండమ్మా నేను దొంగనికాదు. నాది దొంగ బతుక్కాదు..." అభిమానంతో దహించుకుపోతూ కాళ్ళని చుట్టేశాడు.

ఆవిడ దూరంగా జరగ్గా రాయుడిగారి కాళ్ళమీద పడ్డాడు. గొంగళి వురుగులా విదిలించేశారాయన.

"పోరా ఫో పోయి కుక్కలా కాపలా కాయి. మళ్ళీ ఒక్కరొయ్య దొంగతనం చేశావో నిన్ను ప్రాణాల్తో వదల్ను. నేను దేన్నైనా సహిస్తాను కాని దొంగతనాన్ని సహించనొరేయ్ ఫో..."

తలూపి కళ్ళు తుడుచుకుంటూ ఎక్కుపెట్టి విడిచిన బాణంలా వర్షంలోకి దూసుకుపోయాడు వెంకన్న.

నౌకర్లు వెళ్ళేక మెల్లగా అంది రాయుడి గారి భార్య – "బ్రతికి చెడ్డవాడు వెంకన్న. రొయ్యల్ని దొంగిలించాడంటే నమ్మలేకపోతున్నాను"

"నా చెరువులో దొంగతనం చేసి బ్రతగ్గలడనే?" చిత్రంగా నవ్వేరు

"మరి...?"

"వూరికే బెదిరించానంతే"

అర్థంకానట్టు చూసింది.

"వెంకన్న లాటి వాళ్ళు అభిమానం కోసం ప్రాణాలైనా ఇస్తారు. ఆ అభిమానానికి దెబ్బతగిలేలా మాట్లాడేమనుకో మెప్పించడానికి కుక్కలా పడివుండి ఎద్దులా పనిచేస్తారు. మనల్నీ మన ఆస్తుల్నీ చల్లగా కాపాడతారు"

విధ్వీలానంగా నవ్వేరు రాయుడు మీసాలు సవరించుకుని!

# సాహితీవేత్తల చతురోక్తులు

-శంకరమంచి శ్యాంప్రసాద్, Palakurthi, AP

నవరసాల్లో ఆబాలగోపాలాన్నీ అలరించేది హాస్యరసం. ఈ హాస్యం సాధారణంగా భావాశ్రయాన్ని బట్టి, అర్థాశ్రయాన్ని బట్టి పదాగ్రయాన్ని బట్టి ఆయా సందర్భాల్లో తొణికిసలాడుతుంది. యాంత్రికంగా మారిన నేటి జీవన వాతావరణంలో హాయిగా కాసేపు ఉపశమనం పొందడానికి 'హాస్యానికి' మించిన మందు మరొకటి లేదు. గడ్డ కట్టుకున్న మనసును గాలిలో దూదిపింజెలా తేలిక పరిచేవి హాస్యోక్తులు, చతురోక్తులు, ఛలోక్తులు. వ్యక్తులు స్థాయినిబట్టి, సాన్నిహిత్యాన్ని బట్టి ఒక్కొక్కసారి వీటిలో గాంభీర్యం గూడ గోచరిస్తుంది. అంతేకాదు ఉద్రిక్త వాతావరణాన్ని ఉల్లాస పరచే మూలికలు కూడ ఇవే.

తమ అసమాన ప్రతిభా కవితావేశంలో తెలుగు సాన్నిహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఆయా మహాకవులు, రచయితలు, ఆయా సందర్భాల్లో సమావేశాల్లో 'పేల్చిన' చమత్కారపు మాటలు తూటాలను పేర్కొని తెలుగు వాతావరణంలో మనవారంతా ఒక్కసారి మరపురాని మధుర స్మృతులను మననం చేసుకోవడానికి వీలుగా ఉంటుందనే భావంతో ఈ వ్యాసం వ్రాయడం జరుగుతుంది. అంతేకాదు. 'అపహాస్యం' హాస్యంగా చలామణి అవుతున్న కాలంలో 'స్వచ్ఛమై న హాస్యం' ఎలా వుంటుందో అని వివరించడం గూడ ఇక్కడి ప్రధానోద్దేశం. ద్వంద్వార్థాలు, అశ్లీలాలు, వికారపు చేష్టలు కల్గించేది కృతక హాస్యం. ప్రకృతిలా, పరిమళంలా, ప్రమిదలా ప్రమోదాన్ని కల్గించేదే హాస్యం.

జాతి జనుల్లో పాశ్చాత్య వేష, భాషా సంస్కృతుల ప్రభావంతో భారతీయ సంస్కృతీ నాగరికతలకు విఘాతం కలుగుతున్న తరుణంలో స్వజాతిలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి అహరహం తపించి ఉద్యమించిన సాహితీ వేత్త కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు. వారి కవితాభివ్యక్తి ఎంత సునిశితమైనదో వారి చతురోక్తులు కూడ అంత పదునైనవి. ఉదాహరణకు:

ఒక తెలుగు మాస్టరుగారికిసందేహం వచ్చిందట. 'అన్నము' అనే మాట తెలుగా? సంస్కృతమా? అని. అది విన్న విశ్వనాథగారు 'అది తెలియకుండా వాడు అన్నమెలా తింటున్నాడా' అని ఛలోక్తి విసిరారట.

విశ్వనాథగారు బందరులో ఉన్నప్పుడు ఎవరో ఒకాయన ఆయనను వేళాకోళం చేసే ఉద్దేశ్యంలో 'ఏవండి బందరులో గాడిదలెక్కువట కదా?' అని ప్రశ్నించారట. దానికి అదే మోతాదులో విశ్వనాథవారు స్పందిస్తూ 'ఇక్కడ ఉన్న గాడిదలు తక్కువే వచ్చిపోయేవే ఎక్కువ' అని ఠక్కున జవాబిచ్చే సరికి వచ్చినాయనకు దిమ్మ దిరిగింది.

విశ్వనాథవారు పాల్గొన్న ఒక సాహితీ సభకు జాయింటు కలెక్టరుగారు అధ్యక్షులుగానో అతిథిగానో వచ్చారట. ఆ సభలో ప్రసంగిస్తూ సందర్భవశాత్తూ విశ్వనాథవారు మళ్ళీ వచ్చే సంవత్సరం నాటికి ఇతని ఉద్యోగంలోని 'జాయింటు' ఊడిపోవాలన్నాడట సభ ఒక్కసారిగా నిర్ఘాంత పోయి తెప్పరిల్లి 'జాయింట్' పోతే కలెక్టర్ అవుతారని అర్థం చేసుకొని కరతాళధ్వనులు చేసింది.

నవ్యసంప్రదాయోద్యమ నేతగా విశ్వనాథ అభ్యుదయోద్యమ సాహిత్యోద్యం ప్రవక్తగా శ్రీశ్రీ భిన్నదృవాలైనప్పటికి పరస్పరం చతురోక్తులు, ఛలోక్తులు రువ్వుకునేవారట. కవి సమ్మేళనం కొరకు వెళ్ళిన ఈ ఇరువురు మహాకవులకు ఒకే ఆవరణలో బస ఏర్పాటు చేశారట. ఉదయాన్నే శ్రీశ్రీ బావి వద్ద స్నానం చేస్తుండగా అటువైపుగా వెళ్తున్న విశ్వనాథ 'ఏంటి శ్రీశ్రీ గారు నీళ్ళాడుతున్నారా?' అని చమత్కరించగా ఆ మాటకు స్పందిస్తూ శ్రీశ్రీ 'విశ్వనాథ వారు కంటూఉంటే తప్పేమిటి' అని జవాబిచ్చారట.

జస్టిస్ ఆవుల సాంబశివరావు గారు అధ్యక్షత వహిస్తున్న ఒక కవి సమ్మేళనానికి స్వాగత ద్వారం వద్ద 'కవి వృషభులకు స్వాగతం'అని వ్రాశారట. ఆ సభలో పాల్గొన్న దాశరథి మాట్లాడుతూ సందర్భోచితంగా అధ్యక్షత వహించిన వారు 'ఆవుల' వారు కనుక అధిక సంఖ్యలో కవి వృషభాలు రాగలిగాయని చమత్కరించారట. దానితో సభంతా ఘొల్లున నవ్వింది.

1990లో డా॥ సి. నారాయణరెడ్డిగారిని జంటనగరాలలోని వంద సాహితీ, సాంస్కృతిక సంస్థలు సంగం థియేటరులో సన్మానించాయి. ఆ సభకు మహానటులు అక్కినేని నాగేశ్వరరావుగారు అధ్యక్షులు. అధ్యక్ష ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఆయన 'ఇరవై సంవత్సరాల క్రితమైతే బలవంతంగా నాకు అధ్యక్ష పీఠం అప్పగించినపుడు పెళ్ళిపందిట్లో నూతనవధువు కూచున్నంత సిగ్గుతో కూచునేవాణ్ణి' అని చెప్పారు. తర్వాత నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ 'అవును ఒకప్పుడు వధువులా కూచునే నాగేశ్వరరావుగారు హైదరాబాదుకు వచ్చిన తర్వాత మాలాంటివాళ్ళకే 'వరుడై' కూచున్నాడ'ని అనగా క్రిక్కిరిసిన సభికులంతా ఫక్కున నవ్వారు నాగేశ్వరరావు గారితో పాటు.

1988లో రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా గవర్నర్ నగరంలోని ప్రముఖులకు తేనీటివిందు ఏర్పాటు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు, డా॥ సి. నారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అప్పటికే ఎన్నికల ప్రచారంలో పాల్గొని వచ్చిన ఎన్.టి.రామారావు చూచి ప్రక్కనే ఉన్న మరో ప్రముఖుడు 'ఏమండి రామారావుగారు బరువు తగ్గి నట్టున్నారే' అని అనగానే ప్రక్కనే ఉన్న నారాయణ రెడ్డిగారు 'బరువు తరగాలి, పరువు పెరగాలి' అని అన్నారు. ఇది ఛలోక్తి మాత్రమే కాదు సజీవ సత్యం.

రవీంద్ర భారతిలో బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మగారు ద్విశతావధానం చేస్తున సందర్భంలో ఆముళ్ళదిన్నె వెంకటరమణ గారు అప్రస్తుత ప్రాసంగికుల్లో ఒకరు. వారొక చక్కని, కమ్మని చమత్కార భాషణం చేస్తూ 'అవధానిగారూ! ఈ మధ్య నాకొక శుభలేఖ అందింది. అందులో 'కీర్తిశేషుల' వివాహానికి రమ్మని. మరి నేను వెళ్ళాలా, వద్దా? మీరే చెప్పండి' అని ప్రశ్నించారుట. దీనికి స్పందిస్తూ బహుముఖ చతురుడైన నాగఫణి శర్మగారు ' మీరు తప్పక వెళ్ళాలి. వధువు పేరు కీర్తి, వరుని పేరు శేషు కనుక'సభ కరతాళ ధ్వనులతో తన సంతోషాన్ని వ్యక్తం చేసింది.

రాయక నిర్మాతలను, రాసి ప్రేక్షకులను ఏడిపిస్తాడని ఆత్రేయపై నున్న అభియోగం. 'మనసు కవి'గా ఆయన సుప్రసిద్ధుడు. ఆత్రేయ ఒక రికార్డింగు స్టూడియోలోకి వెళ్ళేసరికి అక్కడొక క్రొత్త గాయకుడు పాడుతున్నాడట. అక్కడున్నవారు ఆ క్రొత్త గాయకునిపై అభిప్రాయం తెలుపాల్సిందిగా ఆత్రేయ గారిని

కోరడంతో 'బాలు (బాల సుబ్రహ్మణ్యం) పిలవుతూ పాడతాడు. ఇతను పాడడానికే పిలవుతున్నాడు' అని చెప్పారుట.

వృద్ధ కమ్యూనిస్టు నేత నంబూద్రిపాద్‌ను ఒకసారి విలేకరులు సమావేశంలో మాట్లాడుతుండగా ఒక విలేకరి వారి నుద్దేశించి 'ఏమండి మీకు నత్తి ఎప్పుడూ ఉంటుందా? ' అని ప్రశ్నించాడుట. దానికి జవాబుగా 'నాకు కేవలం మాట్లాడినప్పుడే నత్తి వస్తుంది' అని చెప్పాడుట.

కవిత్వాన్ని ప్రజాస్థానానికి తీసుకొని వెళ్ళిన మహాకవులు తిరుపతి వేంకట కవులు. అవధానాల ద్వారా ఆంధ్ర దేశాన్ని ఉఱ్ఱూతలూగించిన సాహితీ మూర్తులు వారు. వాళ్ళు అవధాన సభలో అప్రస్తుత ప్రాసంగికుడు ఒకరు 'ఏమండి కుక్క ఎడమవైపు నుండి వెళ్ళితే మంచిదా? లేక కుడివైపు నుండి వెళ్ళితే మంచిదా?' ప్రశ్నించాడట. దానికి వారు 'కరవకుండా పోతే మంచిది'అని జవాబిచ్చారట.

మధుర కవిగా కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు సుప్రసిద్ధులు. కావ్యాలు, కవిత్వం, వ్రాయడం ఒక ఎత్తయితే దానికి తగిన పేరు పెట్టడం మరొక ఎత్తుగా భావించాలని వారు కోరేవారు. అది తెలియకుండ కొంతమంది 'ఆధునికత' పేర ఎలా భంగపాటుకు గురవుతారో వారే సెలవిచ్చారు. 'ఒకాయన చక్కని పుస్తకం వ్రాసి దానికి 'స్మశానం'అని పేరు పెట్టాడట. అది చదివిన పాఠకుడు ఒకరు ఆ రచయితకి కలిసిన సందర్భంలో 'ఏమండి, మీ 'స్మశానం' బాగుంది. చూస్తుంటే ఇంకా చూడాలనిపించింది' అని జవాబిచ్చేసరికి రచయిత కాస్త బిక్కమొగం వేశాడట. 'అస్థి పంజరం' అని పేరు పెడితే గూడ అలాగే భంగపాటవుతుందని చెప్పారు. *

## YAKSHA

- by **Sai Sivanand Tunuguntla**, Parlin, NJ

10. Who were the gatekeepers of Vaikunta (abode of Lord Vishnu) who were cursed to become arch rivals to Lord Vishnu in his incarnations (avatars)?
9. Chronologically, which was the the first Avatar of Lord Vishnu?
8. In Varaha avatar of Lord Vishnu, where did he emerge from, initially?
7. Who was the demon killed by Lord Vishnu in Varaha avatar to protect Bhoodevi (Goddess Earth)?
6. Name the devoted son of Hiranyakashipu who challenged his father to prove that Lord Vishnu is omnipresent?
5. Name the king of demons who was vanquished by Lord Vishnu in Vamana avatar?
4. Name the parents of Parashurama (one of the avatars of Lord Vishnu)?
3. Name the avatar of Lord Vishnu in which he helped the gods to obtain nectar from the ocean?
2. Name the feminine form of Lord Vishnu which he usually uses to entice the demons?
1. How did Krishna avatar come to an end?

**Answers to the questions**:

10. Jaya and Vijaya, 9. Matsya (fish), 8. Nostril of Lord Brahma, 7. Hiranyaksha, 6. Prahalad, 5. Bali (grandson of Prahalad), 4. Jamadagni and Renuka, 3. Kurma (turtle), 2. Mohini, 1. Lord Krishna was hit by an arrow on his toe.

## మధుమాసం

అరుదెంచినదీ మధుమాసం
పరికించినదీ విదుహాసం
ఒలికించినదీ దరహాసం
కలిగించినదీ పరితోషం
మిలమిల లాడే తరగలతో
గలగల పారే యేరులతో
నవనవ లాడే ఆకులతో
కళకళ లాడే తరువులతో
కువకువ లాడే గువ్వలతో
గుసగుస లాడే కొమ్మలతో
గుమగుమ లాడే పువ్వులతో
మినమిన లాడే వన్నెలతో
అరుదెంచినదీ మధుమాసం
ఒలికించినదీ చిరుహాసం
పచ్చని ఆకుల హరితముతో
విచ్చిన పూవుల సొగసులతో
రంగుల రంగుల పొంగులతో
మల్లెల జాజుల గంధముతో
మామిడి చిగురుల కుంకుమతో
పూచిన వేపల అందముతో
తీయని చెరకుల తేనెలతో
ఆమని కోయిల గానముతో
ఝుమ్మని తుమ్మెద నాదముతో
ఝల్లన గుండెల మోదముతో
అరుదెంచినదీ మధుమాసం
ఒలికించినదీ తనహాసం
వన్నెల చిన్నెల ప్రకృతియై
అమ్మల మిన్న ఆకృతియై
చిరు చిరు నడకల సొబగులతో
కిల కిల నగవుల వదనముతో
పూవుల తూపుల వాడిమితో
రేగిన భావము వేడిమితో
పూచిన పరువం పొందికతో
నూతన యౌవన కాంతులతో
శుభముల కోరుతు మనకోసం
అరుదెంచినదీ మధుమాసం
ఒలికించినదీ దరహాసం
తొలిగించినదీ మదితాపం
కలిగించినదీ విసువాసం
ఒలికించినదీ పరితోషం
వెలిగించినదీ జనవాసం
కదిలించినదీ హృదిభావం
పలికించినదీ ఒకగీతం

--సుప్రభ

# కబీరు సూక్తులు

విద్వాన్ తెన్నేటి, Warangal, AP

రేపనకు; చేయు మీనాడె రేపటిపని
చేతగాని నేటి కార్యము చేయుమిపుడె,
ఏమి ముంచుకువచ్చునో ఏ క్షణాన
ఇంక కార్యము సాధించుటెన్నడోయి?

జరిగి జపమాల కరమున తిరుగుచుండ
కడగి నాలుక నోటిలో కదలుచుండ
సంచరించెడి మనసేమొ సకల దిశల
ఏమి ఫలమిది జపమని ఎట్టులందు?

రాతిని భజింప లభియించు రాముడన్న
పూని నేనొక కొండకు పూజసేతు
రాతి ఫలమేమి? తిరుగలి రాయి మేలొ
విసురుకొందురు భుక్తికేవేళ జనులు.

సామి! నాకింత ఇచ్చిన చాలునంటి
సాకుకొనగా కుటుంబము చాలినంత
తిండిలేకేను పస్తులు పండకుండ
అతిథి వచ్చిన లేదని అంపకుండ.

అతుల భూతలమెల్ల కాగితముచేసి
నిఖిలతరు సంతతుల లేఖినిగన మర్చి
సప్త సింధువులను సిరాజలము చేసి
గురుని ఘనతను వ్రాయనా తరము కాదు.

జడత వీడుము, విడవోయి మిడిసిపాటు
చేతగాని జుట్టు, కాలము చెంతనుండ
ఎచటనెపుడు కథాంతమో ఎవనికెరుక!
ఇచటనో, దూరదేశమో, ఇంకనెచటో!

నిన్ను నిందించువానిని నిల్పుకొనుము
దరినె వానికి నొక్క ఛప్పరము వేసి,
సబ్బుపనిలేదు, కడుగంగ జలము వలదు,
నీదు నడవడి చక్కనై నిర్మలమగు.

తాళుమా మానసము! ఏల తత్తరమ్ము?
సహనము సహింపుమంతయు చక్కబడును,
ఏమగును మాలి కడవలెన్నిన్నిపోయ,
ఋతువు రావలె, తోట ఫలించు తానె!

బండ శిష్యున కబ్బెను మొండి గురువు
పంతముగ సాధనమునకుపక్రమించి
నీటమునిగిరి దరిజేర నెంచి వచ్చి
కడగి పూన్చిన ఒక రీతి పడవనెక్కి.

మట్టి అన్నది, నిన్న కుమ్మరిని జూచి,
ఎగసిపడి త్రొక్కుచున్నాడవిపుడు నన్ను
వచ్చు నావంతుకూడ రేపటిదినమ్ము
నేల నణగార్తు త్రొక్కి నా కాలి క్రింద

శిష్యుడెట్లుండవలెనన్న చిత్తమందు
గురునకంతయు నర్పింపగోరు నతడు,
ఎట్లు వలయును గురుడన్న, ఎంతకైన
శిష్యునిది గవ్వయ్మైన నాశించనతడు.

కులము నడుగకు సాధువు గోత్రములును
అతని సుజ్ఞానసంపత్తి నడుగవలయు
మంచి కరవాలమును కొననెంచినపుడు
ఏల ఒర? మూలపడియుండనిమ్ము దాని.

ఆకులను మేసినందుకే పీక గోసి
మేకనిత్తురు గద బలి లోకమందు
మేకలను బట్టి తినునట్టి మేటికింక
ఎట్టిగతి బట్టునో తుదకెవ్వడెరుగు?


Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program
Begins
June 14

**Logistic Computer Training**

*A Computer Training School With a Difference*

*Guaranteed job for the Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

*Logistic Solutions, Inc. (LSI)*
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
Visit us at : www.logistic-solutions.com

* Subject to compliance with LSI's criteria

*With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in*

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

*Learn from the basics and become a Computer Pro in 160 hours*

***1-888-LSI TRAIN***

# మెహెరుని అందం

మెహెరుని అందం ఏమనందం ||మెహెరుని||
మెహెరుని అందమె అందం ! అందం ! ||మెహెరుని||
మెహెరుని అందం మెహెరుని చందం
అందం చందం ఏమనందం ||మెహెరుని||
ముఖమరవిందం నయనారవిందం
అందము కనరాదటే....
గోవిందుడన వీడేనే !...... ||మెహెరుని||
కరమరవిందం పదమరవిందం
కన్నుల వీక్షించవే......
ఆపన్నుల రక్షించునే !...... ||మెహెరుని||
ముందు మీసం, ఆ జగదీశం !
వెనుక వేణి, ఆ జగజ్జననీ !
గౌరీశుడని ఎంచవే....
అర్థ నారీశుని గాంచవే...... ||మెహెరుని||
హావం అందం భావం అందం
నయనానందం బ్రహ్మానందం
భక్తిగ కనరాదటే !......
ముక్తిని గొనరాదటే !....... ||మెహెరుని||

– మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, NJ.

# బఫే

-మధుచక్రవర్తి

సమయం... సాయంత్రం ఏడుగంటలు...

నగరం 'కాస్మొటిక్ సర్జరీ' చేయించుకున్న ప్రౌఢలా హుందాగా వుంది.

నగరం నడిబొడ్డున, నీలిరంగు 'నియాన్ లైట్ల' వెలుగుల్లో మెరిసిపోతూన్న, ఆ అయిదు నక్షత్రాల ఆధునిక హోటల్. విటుల కోసం ఎదురు చూస్తున్న ఖరీదైన వేశ్యలా వుంది.

ఆ హోటల్ ఆవరణలోని 'పేరడైజ్ లాన్' ఆ సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించబడింది.

విశాలమైన పచ్చిక ప్రదేశంలో, అక్కడక్కడా క్రమపద్ధతిలో అమర్చిన గార్డెన్ టేబుళ్లూ... కుర్చీలు...ఓ పక్కన చలువ చేసిన తెల్లటి గుడ్డలు పరిచిన పొడవాటి బల్లలూ...వాటపైన ఉంచిన పింగాణీ పాత్రల్లో చవులూరిస్తున్న ఉత్తర, దక్షిణ భారతీయ పద్ధతుల్లో చేసిన వంటకాలతో పాటు, చైనీస్ స్టైల్లో చేసిన పలురకాల డీలిషియస్ డిషెస్...మరోపక్క స్ఫటికాల్లా మెరుస్తోన్న సీసాల్లో 'టెంప్టిం'గా ఊరిస్తున్న దేశ, విదేశిమద్యం...

# రచయిత పరిచయం

"కంగ్రాట్యులేషన్స్..యువన్ది షార్ట్ స్టోరీ (బఫే) అవార్డ్ ఆఫ్ ఆంధ్ర జ్యోతి...న్యూజెర్సీ కాంపిటీషన్ 1997, ప్లీజ్ అటెండ్ ద అవార్డ్ ఫంక్షన్ ఎట్ రవీంద్రభారతి, హైద్రాబాద్ ఆన్ 16 ఆగస్టు 1997, ఎట్ 6.00 పి.ఎమ్...ఎడిటర్ ఆంధ్రజ్యోతి" అన్న టెలిగ్రాం చూడగానే చాలా థ్రిల్ అయ్యాను.

పత్రికారంగంలో, ఎంతో గత చరిత్ర...ఘన చరిత్ర గల్గిన 'ఆంధ్రజ్యోతి' వీక్లీలో...అందునా కథా రచనలో ఘనాపాటి అయిన శ్రీదాట్ల ధీటైన సంపాదకత్వంలో, ఈ బహుమతి రావడం, ఓ విశిష్ట పురస్కారంగా నేను భావిస్తున్నాను.

నా గురించి...

నన్ను 'మధుచక్రవర్తి' అంటారు.

పుట్టింది...ఎదిగింది...చదివింది...ఉద్యోగం చేస్తోంది అంతా విశాఖపట్నంలోనే. వైజాగ్ 'నేవల్ డాక్ యార్డ్' డిజైన్ బ్యూరోలో ఉద్యోగం...కళాప్రపూర్ణ శ్రీగణపతి అచ్యుత రామరాజుగారి, సారథ్యంలో నవనవోన్మేషంగా విలసిలుతూన్న 'విశాఖ సాహితి'లో కార్యవర్గ సభ్యునిగా సాహితి సేద్యం...

కథ...కవిత...పాట...నాటిక ప్రక్రియల్లో వందకు పైగా రచనలు, తెలుగులో వచ్చిన...వస్తూన్న అన్ని ప్రముఖ పత్రికలలోనూ, విశాఖ ఆకాశవాణిలోనూ, ప్రచురితం...ప్రసారితం...ఇదివరలో జ్యోతి మంత్లీ...ఉదయం వీక్లీ (పురాణం సంపాదకత్వం)లలో బహుమతుల స్వీకారం...

ఇంట్లోనూ...ఆఫీసులోనూ...ఇష్టాగోష్టుల్లోనూ సాహితి మిత్రులతో ఎడతెగని కబుర్ల కలబోత, ఓ కమ్మని కలలాంటి అనుభూతి...

లలిత కళల పట్ల విపరీతమైన మక్కువ... వెన్నెలన్నా...వెన్నలంత చల్లని, తెల్లని మనసున్న మనుషులన్నా పడి చస్తాను.

సున్నితత్వం...భావుకత్వం నాతత్వం...

మానవతావాదం...నా వాదం...

అనాధలకూ...అభాగ్యులకూ ఏదో చెయ్యాలన్నదే నానివాదం...

చిన్నన్నాయ్ వెంకట్...చిన్నక్కాయ్ విమల, నాలోని రచయితకు ప్రేరణ అయితే, ఠాగూర్...సంజీవ్‌దేవ్‌ల రచనలు ప్రాణం...

శ్రీమతి...'రూప'. సుపుత్రుడు...'హర్ష'.

ఇదీ స్వోత్కర్ష...

ఇక చివరిగా...నాకీ బహుమతికి కారకులైన, ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి...సంపాదక వర్గానికీ...న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారికీ...రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాస్) వారికీ నాకృతజ్ఞతలు!

నమస్కారములుతో

– మధుచక్రవర్తి

కంచి కాశ్మీర్ పట్టుచీరల్లో...బెంగాలీ, మార్వాడీ చీర కట్టుళ్లలో...స్లీవ్‌లెస్లతో... లోనెక్కుల్లో...మిడ్డీలు...చుడీదార్లతో...సిగచుట్టూ...బాబ్డ్‌కట్‌లతో, ఆడవాళ్లూ...

త్రీపీసెస్...సఫారీసూట్లలో...జీన్స్...టీ షర్టుల్లో... ఖాదీ సిల్కూ...పొందూరు ఖద్దర్లలో మగాళ్లూ...

తెలుగువాళ్లతో పాటు పంజాబీలు...మార్వాడీలు...కన్నడులు...తమిళులూ...మలయాళీలూ...వాళ్ల మధ్యన తళుకు,తళుకు మంటున్న విదేశీయులూ...అక్కడ అలా కలయ తిరుగుతూ ఉంటే...జాతీయ సమైక్యతకు సరియైన సన్నివేశంలా...నవనాగరికతకు సజీవ నమూనాలా... కాస్మోపాలిటన్ కల్చర్‌కి, క్లాసిక్ క్లాసిలా ఉందా ప్రదేశం...

విశాలమైన 'లాన్'లో అక్కడక్కడా పెద్దపెద్ద కుండీల్లో 'ప్లాంట్' చేసిన క్రోటన్స్, మిణుకు మిణుకు మంటున్న చిన్న చిన్న రంగు రంగుల బల్బులతో అలంకరించ బడ్డాయి.ఎక్కణ్నుంచో మంద్ర స్థాయిలో వినిపిస్తూ, అహుతుల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తోంది 'పంకజ్ ఉధాస్' ముఖమల్ గొంతు...

తెల్లటి యూనీఫామ్స్‌ల్లో...చేతుల్లో ట్రేలతో చలాకీగా తిరుగుతూ, చకచకా ఎవరికి కావలసినవి, సకాలంలో సరఫరా చేస్తున్నారు హుషారైన వెయిటర్లు.

ఈ రోజు అక్కడ అంత హడావుడికి కారణం... దేశంలో పాతిక మంది అత్యంత ధనికుల్లో ఆఖరి వాడుగానూ... రాష్ట్రంలో పదిమంది సంపన్నుల్లో మొదటివాడిగానూ ముద్రపడి మల్టీ మిలియనీర్...మెగా ఇండస్ట్రియలిస్టు మిస్టర్ జి.కే.ముద్దుల కూతురు మాళవ్య మొట్ట మొదటి పెళ్లి రోజు! ఫస్ట్ మేరేజ్ డే సెలబ్రేషన్!

అమెరికాలో 'ఎంబియ్యే' చేసి వ్యాపార వ్యవహారాల్లో మెళకువలు తెలిసిన మాళవ్య, ఓ 'ఇండస్ట్రియల్ సెమినార్' లో కలుసుకున్న రాజస్థానీ యువ పారిశ్రామిక వేత్త, 'కిషోర్ చంద్ కజారియా'ను ప్రస్తుత పారిశ్రామిక రంగులో ఓ 'ఫ్లరిషింగ్' 'షరీఫ్' గా గుర్తించి, మేరేజ్ చేసుకుంది.

ఆ విందులో...ఆ సమత వెల్తుర్లో...

ఒక పక్క ప్రభుత్వ ప్రయివేటు వ్యక్తుల మంతనాలతో లక్షలకి లక్షలు చేతులు మారుతూ వుంటే... మరో పక్క కుట్రల రాజకీయపుటెత్తులకి పై ఎత్తులు రూపుదిద్దుకుంటే వ్యాపారాల్లో... వ్యవహారాల్లో, తలమునకలవుతున్న భర్తల్ని 'డిస్టర్బ్' చేయడానికి ఇష్టపడని 'ది మోస్ట్ ఒబీడియంట్' భార్యలు తమ కారు డ్రైవర్లనీ, భర్తల మగ పర్సనల్ సెక్రటరీలనూ, గప్‌చుప్‌గా, గుట్టు చప్పుడు కాకుండా, క్రోటన్ పొదల క్రీనీడల చాటుకి లాక్కుపోతున్నారు.

సమయం... రాత్రి తొమ్మిది గంటలు...

పార్టీ తారాస్థాయినందుకుంది.

గాజు టేబిళ్లపై అంత వరకూ, సుతారంగా గలగలలాడిన, నాజూకు గాజు గ్లాసులు, భళ్లు భళ్లున బద్దలవుతున్నాయి... గోప్యంగా మొదలైన మంతనాలు, బహిరంగమై, అరుపులూ... కేకల్లోకి ఎదిగాయి... క్రోటన్ పొదలమాటున గుసగుసలు, కేరింతలూ... నిట్టూర్పుల్లోకి మారాయి.

భర్త ఎక్కడున్నాడో భార్యకూ...

భార్య ఎక్కడుందో భర్తకీ...

పెళ్లి కావల్సిన తమ పదిహేడేళ్ల కూతురెక్కడుందో ఆ ఇద్దరికీ తెలీని పరిస్థితి!

'అరిస్టోక్రసీ' కసి కసిగా ఒంటిమీది వలువల్నీ, నైతిక విలువల్నీ, ఒక్కొక్కటిగా విసర్జిస్తూన్న వేళ అది!

సమయం రాత్రి పది గంటలు...

సాయంత్రం నుంచీ అవిశ్రాంతగా, యంత్రంలా పనిచేస్తోన్న వెయిటర్ చంద్రానికి, ఆత్రుతగానూ, అసహనంగానూ వుంది.

ఈరోజు తను ఇంటికి త్వరగా వెళ్లాలి!

రోజూ ఇల్లు చేరేది, రాత్రి పన్నెండు తర్వాతే అయినా, ఈ రోజన్నా కాస్త తొందరగా వెళ్లాలి!

అవును! ఈ రోజు రాజ్యం తన కోసం ప్రత్యేకంగా ఎదురు చూస్తూ వుంటుంది!

తనీ ఉద్యోగంలో చేరి, ఇంకా ఆర్నెల్లన్నా కాలేదు. అప్పుడే సెలవులూ పర్మిషన్లూ అంటే, బాస్ భాస్వరంలా మండిపడతాడు. అర్ధంతరంగా ఆగిన తన రెండేళ్ల డిగ్రీ చదువుకి, ఈ మహాపట్నంలో ఈపాటి ఉద్యోగం దొరకడమే గగనం! తన ప్రేమ పెళ్లికి ఇదే కొండంత ఆసరగా నిలిచి, జీవితానికో, కొత్త వూపిరినిచ్చింది.

ఆలోచనల్లో, ఆరోజు పార్టీ 'హోస్ట్' మిస్టర్ జి.కే. టేబిలు మీద పగిలిన గ్లాసు ముక్కల్ని ఏరుతున్న, చంద్రం వేలిలో కస్సున దిగబడిందో గాజు పెంకు... చిప్పున రక్తం చిమ్మే సరికి, చటుక్కున వేలు తీసి నోట్లో పెట్టుకున్నాడు. అది గమనించిన జి.కె...

"ఏం పేరోయ్ నీది? సాయంత్రం నుంచీ చూస్తున్నాను గొడ్డులా కష్టపడుతున్నావ్... వెరీ గుడ్! మందు కొడతావా?" అంటూ బాటిల్ ముందుకు నెట్టాడు.

"అబ్బే అలవాటు లేదండీ..." తడబడ్డాడు చంద్రం. జి.కే. ఆశ్చర్యంతో కనుబొమలెగరేసి,

"గూడ్! పోనీ... ఫుడ్ కొడతావా..." అంటూ బిరియానీ ప్లేటుని ముందుకి తోసాడు.

"అబ్బె... వద్దండీ..." మరింత తడబడ్డాడు చంద్రం. అందుకు జి.కె. పగలబడి నవ్వుతూ.

"భలేవాడివోయ్... ఇదీ అలవాటు లేదా! మరి... దేని కోసం బతుకుతున్నావోయ్ పిచ్చోడా..." అంటూ తన ఖాళీ గ్లాసులో మందు నంచడంలో మునిగిపోయాడు.

* * * *

చంద్రం డ్యూటీ పూర్తి చేసుకుని, ఆరోజు సాయంత్రం ముందుగానే కొని వుంచిన మల్లెపూల పొట్లాంతో ఇంటికి బయల్దేరాడు.

అతడికి ఎక్కడో వూరి చివర, సముద్రపు వొడ్డున పాడుబడ్డ డాబాపై, రేకులగూడులో, ముడుచుకు పడుకునో... గడపకు ఆనుకునో... తన కోసం ఎదురు చూసే 'రాజ్యం' గుర్తొచ్చింది.

... పిచ్చి పిల్ల... తన భావి జీవితం గురించి ఎంత గొప్పగా అందంగా వూహించుకుందో... నగరంలో రాజభవంతుల్లో పెరగకపోయినా, ప్రశాంతమైన పల్లెటూరిలో మధ్యతరగతి ఉమ్మడి కుటుంబంలో తల్లిదండ్రుల అన్నదమ్ముల ఆప్యాయతాభిమానాల మధ్య గుట్టుగా గారాబంగా బ్రతకాల్సిన తను, తన కోసం... తన ప్రేమ కోసం, అయినవాళ్లనందర్నీ విడిచి, తనే సర్వస్వం అని తలచి, తనతో నడచి, ఈ వూరుకాని వూళ్లో, రేకుల గూడులో, ఆకల్నీ... ఆశల్నీ చంపుకుని ఛన్ని అవస్థలు పడుతుందో...

అతడి గుండె మూలిగింది...

* * * *

సమయం... రాత్రి పదకొండున్నర గంటలు...

చంద్రం ఇంటికొచ్చే సరికి, ప్రాణం లేచివచ్చినట్టయింది రాజ్యానికి. అప్పటి కప్పుడే, బొగ్గుల కుంపటి రాజేసి, వేన్నీళ్లు పెట్టి, అప్పటికే దంచి సిద్ధం చేసిన కుంకుడు రసంతో స్వయంగా అతడికి తలస్నానం చేయించి, తువ్వాలుతో, పసిపిల్లాడికి మల్లే, వొళ్లంతా మురిపెంగా తుడిచి, తడారిన జుట్టుకి సాంబ్రాణి ధూపం వేసి, కట్టుకోడానికి మల్లెలా ఉతికిన, తెల్లటి పొడి లుంగీ యిచ్చింది.

తను కూడా తలస్నానం చేసి, ఆరోజే ఉతికి, పలచగా గంజిపెట్టిన, చందనపు రంగు నేత చీర కట్టుకుని, భర్త తెచ్చిన మల్లెపూలు తలలో తురుముకుంది. నొసటన కుంకుమ అద్దుకుని, చంద్రం పాదాలకు నమస్కరించింది.

ఇద్దరి మధ్య విస్తరి పరచి, ఉలవ చారుతో కలిపిన అన్నాన్ని, గోంగూర పచ్చడితో, ఒకరికొకరు, కొసరి కొసరి మరీ తినిపించుకున్నారు.

భోజనం అయ్యాక, ఆరు బయట డాబా పిట్ట గోడ పక్కగా తుంగచాప పరచి, దాని మీద శుభ్రంగా ఉతికిన తెల్లటి దుప్పటి పరచింది రాజ్యం.

* * * *

సమయం... రాత్రి పన్నెండు గంటలు...

నగరం నడిబొడ్డున ఉన్న ఆ అయిదు నక్షత్రాల అత్యాధునిక హోటల్ ఆరో అంతస్తులో, ఆరు వందల ఆరో నెంబరు గదిలో... 'అపుడ్డోరు' షూటింగుకొచ్చిన, ఓ వర్ధమాన అర్ధ నగ్న సినీతార నగ్న దేహాన్ని ఆబగా చూస్తూ, గ్లాసులోని స్కాచ్ చప్పరిస్తూ, మధ్యలో ఆమె అవయవ సంపదల్ని నంజుకుంటూ, జి.కె. అల్లుడూ... మాళవ్య రాజస్థానీ మొగుడు... కిషోర్ చంద్ కజారియా...

అదే హోటల్, అయిదో అంతస్తులో అయిదు వందల అయిదో నెంబరు గదిలో, తన భర్త పర్సనల్ సెక్రటరీ గోకుల్‌చంద్ గుజారియా, ఛాతీమీద ఒత్తుగా పెరిగిన వెంట్రుకల్లలో, వేళ్లు జొనుపుతూ... అతడి గుండెకు, తన 'గుండెలు'..

అతడి పెదవులకు తన పెదవులు అదుముకుంటూ, హత్తుకుంటూ జి.కె. కూతురు మాళవ్య...

ఎవరికి వారే, తమ మొట్టమొదటి పెళ్లి రోజును ఘనంగా 'సెలబ్రేట్' చేసుకుంటున్నారు.

అదే సమయానికి...

వూరు చివర, సముద్రపు వొడ్డున ఉన్న ఆ పాత డాబాపై ఆరుబైట వెన్నెట్లో, వెల్లకిలా, తన ఒడిలో తలపెట్టి పడుకున్న, చంద్రం జుట్టులోకి, లాలనగా వేళ్లు జొనుపుతూ, గోముగా అతడి నోట్లోకి తమలపాకు చిలకనెడుతూ, మెల్లగా చెవిలో గుసగుసలాడినట్టు అడిగింది రాజ్యం...

"చందూ... ఈరోజు మన మొదటి పెళ్లి రోజని తెలిసి కూడా ఆలస్యం చేశావేమ్మా..."

కనులు మూసుకుని, ఆమె ఒడి వెచ్చదనాన్ని అనుభవిస్తున్న చంద్రం, ఆమె మాటలకి కనురెప్పలు తెరిచి ఆమె కళ్లల్లోకి చూస్తూ...

"సారీ రా...రాజీ... ఇవ్వాళ మా హోటల్లో 'జి.కె. గార'నీ పెద్ద ఇండస్ట్రియలిస్ట్... అతగాని ఏకైక కూతురు మాళవ్య మొట్ట మొదటి పెళ్లి రోజు సందర్భంగా, చాలా గ్రాండుగా 'బఫే' డిన్నరిచ్చాడు. చాలా 'ప్రిస్టీజియస్' పార్టీ అది. డబ్బు మంచి నీళ్ళలా ఖర్చుపెట్టాడనుకో. మా బాస్‌కి బాగా కావలసినవాడు, అందుకే పార్టీ పూర్తయ్యే వరకూ ఉండక తప్పింది కాదు. అసలీరోజు పార్టీలో ఆ 'జి.కె.'గారు నన్ను తెగ మెచ్చుకుని; తినమనీ, తాగమనీ ఎంత బలవంతం చేసారనుకున్నావ్? నాకా తాగుడూ తిండీ ముఖ్యమా? నువ్వు ముఖ్యమా? అందుకే ఆ పెద్దాయన బలవంతం చేసినా తప్పించుకు వచ్చేశాను. చూసావా? మన పెళ్లి రోజున నా ఈ ఆలస్యానికి కారణం మరొకరి పెళ్లి రోజన్న మాట! ఏం కోపమొచ్చిందా నందూ" అంటూ బుంగమూతి పెట్టాడు.

అతడి మాటలు విన్న రాజ్యం చలించిపోతూ...

"నీ మీద నాకెప్పుడైనా కోపమొచ్చిందా బుజ్జీ నందూ... అయినా ఎందుకలా చేశావు? ఈరోజు మన పెళ్లి రోజునాడైనా, మంచి విందు భోజనం చేసి రావలసింది..." అంది ఆర్తిగా అతని తలని తన గుండెలకు పొదువుకుంటూ.

గంజిపెట్టిన నేత చీర ముతకదనం... ఆ ముతకదనంలోని మెత్తదనం అతడికి తెలుస్తూనే వుంది. కుడిచేతిని పైకెత్తి, ప్రేమగా ఆమె కుడిచెంపను నిమురుతూ...

"ఏమన్నావురా... రాజీ... ఇక్కడ నువ్వు వొళ్లంతా కళ్లు చేసుకుని, నాకోసం ఎదురు చూస్తూ వుంటే... నన్ను అక్కడ విందు భోజనం, ఆరగించి రమ్మంటావా?" అంటూ, రెండు అరచేతుల్తో ఆమె ముఖాన్ని కిందికి వంచుతూ ఆమె గుండెల్లోకి గునగునలాడుతున్నట్టు...

"నీ కళ్లల్లోని చల్లదనం...
నీ పెదవుల్లోని తియ్యదనం...
నీ వొడిలోని వెచ్చదనం...
నీ కౌగిలిలోని మెత్తదనం...
నీ గుండెల్లోని ప్రేమధనం...
అన్నిటినీ మించి...
అమోఘమైన, నీ ఆడతనం...

ఇలా, నా ఎదురుగా రాసులు రాసులుగా పోసి, స్వచ్ఛమైన... అచ్చమైన...అరుదైన... అతి విలువైన "బఫే డిన్నరు" నువ్వు ఇస్తుంటే... ఎక్కడ మొదలుపెట్టాలా...

ఏది ముందు రుచి చూడాలా... అద్భుతమైన, అమోఘమైన ఈ విందు ఆరగించడానికి, ఈ చిన్ని రాత్రి, అసలీ అల్పమైన జీవిత కాలం సరిపోతుందా అని, నేను 'వర్రీ' అవుతూంటే, వెర్రి మొర్రి ఆలోచనల్తో విలువైన సమయాన్ని వృధా చేస్తావేంట్రా నందూ..." అంటూ మునిపంట ఆమె పెదవుల్ని అందుకున్నాడు చంద్రం.

ఆకాశాన అనంతంగా పరచుకున్న నక్షత్ర సమూహాలు మాత్రం... తమ తళుకు తళుకు అభివందనల అక్షతలను ఆ అయిదు నక్షత్రాల హోటల్ గదిలోని, ఆగర్భ శ్రీమంతుల దంపతులపై కాక, ఈ ఆరుబయట, పాతకాలపు డాబా మీద, వెన్నెల పరదాకింద, తమ పేద గుండెల్లోని, ప్రేమ నిధుల్ని, తమకంగా, తన్మయంగా ఒకరికొకరు అర్పించుకుంటున్న ఈ ప్రేమ జంటపై వెదజల్లి,

# రైలుబండి కోసం

మాధవ్, Nicosia, Cyprus.
E-Mail: madhava@mcmrb.com.cy

వెన్నెల్లాంటి అందమైన ఒక పసితనపు జ్ఞాపకం!
తాతకి ఆడుకుంటానికని అబద్ధం చెప్పి
రైలు స్టేషను అరుగులమీద కూర్చుని
వచ్చివెళ్లే రైలుబండ్లని చూసే
పసితనపు జ్ఞాపకం...

కదిలిపోయే రైలుబండినిచూసినా
ఎర్రగుడ్డ చూపించి సర్కస్‌వాడిమల్లే
అంతపెద్ద దయ్యంలాంటి రైలుబండినీ
అమాంతంగా ఆపుచేసే స్టేషన్ మాష్టర్‌నిచూసినా
ఆరాధనా భావం పొంగి పరవళ్లుతొక్కేది.

స్టేషన్ మాష్టర్ ముద్దుగా తలనిమిరి చాక్లెట్టిస్తే
విచ్చుకున్న పత్తికాయల్లాంటి కళ్లతో
ప్రపంచాన్నే జయించిన సంబరం మనసంతా ఊపేసేది,
తోటిపిల్లల కళ్లలో నన్ను హీరోనిచేసేదా రైలుబండి.

కీచుకీచుమంటూ చప్పుళ్లు చేస్తూ -
అచ్చూ ముసలితనం మీదబడ్డ మా తాతకిమల్లే
ఉసూరుమంటూన్నట్టు మెల్లగా ఆగేదా రైలుబండి.

రైలుఆగిందంటే ఆ తర్వాత జరిగే తిరనాళలాంటి సంబరం
నన్నింకా ఆశ్చర్యపరుస్తూనేవుంటుంది...
బిలబిలమంటూ పుట్టల్లోంచి బైటికొచ్చే చీమల్లాగా
మనుషులు మనుషులు కుప్పలుతెప్పలుగా మనుషులు
రైలుఆగిందంటే ఈనిందన్నట్లు లెక్కట!

"నువ్వు నాకేపుట్టావురా కన్నా.."
అని ముద్దుగా గోరుముద్దలు తినిపిస్తూ
మా అమ్మ చెప్పిందాకా
మనుషులు రైళ్లలోంచి పుడతారనీ
ఈనడంకోసమే రైలు ఆగుతుందనీ
మా భద్రిగాడు చెబితే నమ్మేసిన రోజులవి!!!

రైలుబండిని చూస్తే పసితనపు సంబరం
వెన్నెల్లాగా పరుచుకుని
రారా చిన్నాడా రారమ్మని పిలుస్తున్న జ్ఞాపకం.

-----((((()))))-----

# NORTH SOUTH FOUNDATION
# 1998 CENTRAL JERSEY REGIONAL CONTEST

Spelling Bee for Indian-American children under 12yrs.
Vocabulary (Word meaning) Contest for children under 16yrs.
On April 26th, Sunday from 1:00 p.m.
at the Congregation Beth-El, 91 Jefferson Blvd., Edison, NJ



The winners of the regional contests will be invited to the National Championship Finals
To be conducted by the North South Foundation in San Diego on September 5, 1998
1st, 2nd, and 3rd place winners of the National Finals will be awarded scholarships

**$2,000 $1,000 $600**

*** $36,000 was given out during the last 5 years!!! ***

**Please make copies of this registration form and give it to your friends and relatives. Visit Foundation Web Site at www.northsouth.org.**

## REGISTRATION FORM

** Please Print**

Name:______________________
Citizenship______________________
National Origin: ______________
GRADE :____ AGE :______
Date of Birth :______________

Check NO: ________Date:_______

Reg. Fee $12

As of 8/31/98, I will be under 12 yrs. I want to register in the regional spelling Bee. ( )

As of 8/31/98 I will be under 16 yrs. & completing 10th grade or less. I want to register in the regional vocabulary contest. ( ) (word meaning)

## PARENTS INFORMATION

**Please Print**

**e-mail Address:**______________

Father's Name:______________
Citizenship______________
National Origin:______________
Occupation:______________

Mother's Name:______________

Citizenship______________
National Origin:______________
Occupation:______________

Address :______________

______________

Home Tel#______________

Please make a tax-deductible contribution for this good cause.

## INSTRUCTIONS CALL

Murali Gavini 908-464-4159
e-mail: **Error! Bookmark not defined.**
A.R. Srinivasan 732-545-9239
e-mail: **Error! Bookmark not defined.**
Bhuvana Iyer 732-634-3130
P. Sundaram 973-533-0618
Sajani Joshi 908-598-0898
e-mail: **Error! Bookmark not defined.**
Rajam Ramanathan 201-666-6811
e-mail: **Error! Bookmark not defined.**

Please mail completed application w/check for $12 payable to :
**North South Foundation**

**Mail to: Dr. Murali Gavini**
**58 Crane Circle**
**New Providence, NJ07974**

**Deadline: 4/20/98 but hurry up**

Sample words with contest details will be mailed as soon as you register. Register immediately to have more time to prepare for the contest.

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**[illegible] dall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Rao P. Potharlanka, 30 Conduit Street, Succusaunna, NJ 07876.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

---

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person. When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES. Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

చేసుకున్నట్లే, ఈ చింతలకు, ధైర్యం అనే ఉప్పువేసి అనుభవిస్తూ ఉంటే అంతగా బాధించవు. కావాలంటే పసుపు అనే పరమాత్మ చింతన జోడిస్తే నిశ్చింతగా ఉంటుంది.

ఈ 'చింత' కు 'సీమ' చేరిస్తే అది పులుపుపోయి తియ్యగా ఉంటుంది 'సీమచింతకాయ' లని గుండ్రంగా జిలేబిచుట్టలలాగా మెలికలు తిరిగి రుచిగా ఉంటాయి అన్ని వస్తువులకు "ఫారిన్ లేబిల్ " తగిలిస్తే దానిలోని అపరిపక్వత పోయినట్లుగా, చింతకు సీమలాగా మన జీవితంలోని చింతలకు ప్రేమ తగిలించాలి.

ఇన్నింటికి మూలకారణమైన "చింత" ను "చింతా నాస్తి ఖిలా( చింతయే లేదు.)" అని కొట్టిపారేస్తే ఎలాగండి యోగిగారు? అది ఆయనకు సరిపోయింది. మనలాటి సాధారణ వ్యక్తుల మాటేమిటి? దేనికి చింత లేదు అని సదాశివ బ్రహ్మేంద్ర యోగి గారు అంటే, భార్య పద్మావతిని అమితంగా ప్రేమించే "పద్మావతీ చరణ చారణ చక్రవర్తి" అని చెప్పుకున్న జయదేవ కవి, శ్రీకృష్ణుడు "చింతాకులుడు" అయి పొదరింటిలో రాధకొరకు ఎదురు చూస్తున్నాడు అని వర్ణిస్తాడు- పరమాత్మకే ప్రియురాలు (భార్య) చింత ఉందంటూ నిర్భయంగా.........

---

## ఆశీస్సు

తను కన్న అకృత్యాలెన్నో
తను విన్న అధర్మాలెన్నో
తన గర్భంలోన జీతించిన
బరువైన చరిత్రలు ఎన్నో
చదును చేసికొని
ఎదను హత్తుకొని
మహా సముద్రుడు
మహా సముద్రుడు
అకాశమనే అద్దం చూస్తూ
నీలి రంగు మేనంతా పూస్తూ
అరుణ రుచుల భాస్కరబింబంతో
లలాటమున తిలకం ధరియించి
తనకు తానుగా అలల ఘోషలో
జోకొట్టుకు అలసిన తరుణంలో
ఎదురుగ కొండల శిఖరంపై
జరుగుతున్న పెండిలి వైభోగం
చూచి, వధువు ప్రక్కనె కళ్ళార్పుచు
మాతృమూర్తి, తండ్రియు
మురిపంతో
రాలే అశ్రువులాకట్టుకొనుచు
పొంగే హృదయం ఊపులు చూస్తూ
మహా సముద్రుడు
మహా సముద్రుడు
తన పూర్వం ఒక నిముసంలో
గురుతు వచ్చి మున్నెపుడో తానూ
అనాదిగా యుగ యుగాల వెనుకను
ముద్దుల కూతురు లక్ష్మీదేవిని
వధువుగ చేసి మహా విష్ణువునకు
ఒసగిన సమయం గుర్తుకు రాగా
తల్లులందరకు, తండ్రులందరకు
ఇంతేగద, బిడ్డల ఎడబాటులు
అని అశ్రువులొలికించాడు
అవి తన మేనుక భేదంగా
మహా సముద్రుడు
మహా సముద్రుడు
ఆ వధువును ప్రేమగ తిలకిస్తూ
ఆది దంపతులు ఎపుడొ ధరించిన
ఆ కల్యాణపు తిలకమ్మే
ఈ దంపతులూ ధరించినారని
తలంచి, హసించి, తరంగాలతో
ఆశీస్సులనర్పించే మదితో
చేత నక్షతలు లేవని వగచి
తృటి పొగ మంచుల మధ్యంలో
ఆణి ముత్తెములు చేతను బట్టి
తన గర్భంలో దాగినవెన్నో
నవరత్నాలను, గుప్పిట దాల్చి
అవి అక్షతలుగ మంత్రించి
నింగిని తాకే అలల కొనలతో
వధూవరులపై, జల జల రాల్చి
శుభము, శుభమ్మని ఆశీస్సిచ్చి
హోరని పాడుచు సమ్మోదంగా
అలలూ, గాలీ కలిసి మ్రోగగా
ప్రపంచమంతా ప్రతిధ్వనించగ
తిరిగి వధూవరులను దీవించె
దయామయుండగు మహా
సముద్రుడు
అనాది వేలుపు మహా సముద్రుడు.

–చెరుకూరి శోభ
Turlakh, CA

---

# అష్టావధానం

"ఈశ్వర" ఉగాది పర్వదిన సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయం, చొప్పదండి లో శ్రీ శేషం సుప్రసన్నాచార్యులు నిర్వహించిన అష్టావధాన పద్యాలు. పృచ్ఛకులు: శ్రీయుతులు శంకరమంచి శ్యాంప్రసాద్, మదన్‌రావు, ఆర్. అనంతశయనారెడ్డి, యస్. రమేశ్, వి. సుధాకర్, ఏ.వి. శేషగిరిరావు, చిరంజీవులు రాంప్రసాద్, నవత.

<u>1. నిషిద్ధాక్షరి</u> – ఉగాది గూర్చిన కందపద్యము

కలయె కన్పట్టున్ ఈ
కలిలో మర్త్యుల్ నడచుట కష్టమటంచున్
ఇలకోయిల వినిపించెడు
వెలిగిన శుభసంవత్సరాది వేళలయందున్.

<u>2. సమస్య</u> – కాశ్మీరమున చిచ్చుబెట్టుముకవీ! కైమోడ్పులర్పించెదన్.

రశ్మీయుక్త పరాక్రమ జ్వలిత పారావారసీమన్ సదా
అశ్మంతమ్మును టెర్రరిష్టు దనుజుల్ ఆక్రోశమున్ జూపగా
వేశ్మంబుల్ నశియించిపోయె కడు ఆవేశమ్ముతో శాంతికై
కాశ్మీరమున చిచ్చుబెట్టుము కవీ! కైమోడ్పులర్పించెదన్.

<u>3 దత్తపది</u>: ఎవరెడి, జీపు, నోవినో, నిప్పో – ఈ సెల్పుల పేర్లతో మత్తేభంలో – మహాభారతంలో ఒక ఘట్టం.

అలరన్ వీరులు పాండవుల్నెవరుఢీయంచున్ విరోధింతురే
చెలిమిన్ వీరల శాంతియేర్పడగ రాజీపుష్పముల్ పూయవా?
తలలో దూర్చె మంచిమాటలు యికన్ తానోవినో మానునో?
కలనిప్పోడిమి కౌరవేంద్ర సుమతుల్ ఖండింపరా యుద్ధమున్.
*(కృష్ణుడు ధృతరాష్ట్రునితో చెప్పిన సందర్భం)*

<u>4. న్యస్తాక్షరి</u> – 1వపాదంలో 9వ అక్షరం న, 2వపాదంలో 16వ అక్షరం వో, 3వపాదంలో 5వ అక్షరం ద, 4వపాదంలో 11వ అక్షరం య – ఈ విద్యాలయ వర్ణనను ఉత్పలమాలలో

పచ్చని వృక్షముల్ దనర ప్రాపు వహించి వినమ్రరూపమై
వచ్చిన ఛాత్రుల్ బొదిమి భాసురమైన భవోన్నతిన్ సదా
మెచ్చెడు మోదమిచ్చి గురుమేధలలోన దయాశ నింపి తా
నచ్చెరువొందజేసి యహహోయనిపించు నవోదయమ్మునన్.

<u>5. వర్ణన</u> – వర్తమానంలో భరతమాత – ఉత్పలమాలలో

అందము కందళించు భరతావనిఈ దేహము రక్తసిక్తమై
డెందము గాయమొందినది, ఠీవి నశించెను, రూపమీయెడన్
చందముకోలుపోయినది జాడ్యము వీడుచు నిద్రలేపు మో
మందపు బుద్ధుడా! మతిని మర్దనచేయుము భారతీయుడా!

<u>6. ఆశువు</u>: కమలం, చక్రం, సైకిల్, చేయి పార్టీల గుర్తులతో రాబోయేపరిస్థితి

కమలమెన్నికలకలను గనుచునుండె
చక్రమీవేళ మూర్ఛతో చతికిలబడె
సైకిలన్నింట పరుగెత్తె సైయటంచు
చేయి నీతికి "చేయిచ్చి" చేవ చచ్చె
ఈ కుటిల రాజకీయముల్ యినుమడింప
భారతావని రోదించె బాధతోడ.

<u>7. వారకథనం:</u> 1. 6.12.1998 – ఆదివారం, 2. 12.01.1982 బుధవారం
2. 12–01–1982 – మంగళవారం

<u>8. అప్రస్తుతప్రసంగం, ఆశువు</u> సమర్థవంతంగా సాగింది.

– సుస్మిత
Choppadandi, AP

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
450 West End Ave. #60
North Plainfield, NJ 07060
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________
__________ __________
__________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) FAMILY $25/Year
( ) SINGLE $20/Year ( ) STUDENT $20/Year

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Raghav Ponnaluri, 450 West End Ave. # 48, North Plainfield, NJ 07060.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

**Matrimonials.................................** **March 1998**

**F98011003**: Telugu Brahmin parents, Koundinyasa Gotram, seek a groom for their daughter, 26 yrs., height 5'4½", MS (Biology), F-1 Visa. Send biodata with photo to the address given below.

**F98011013**: Correspondence invited from professionals, non-smokers, non-alcoholics, vegetarians, US Educated, for Telugu Brahmin Attorney, Educated here, 28 yrs, 5'3", US Citizen, employed in Manhattan. Family from Mid-Atlantic Area, P.O.Box 2319, Jenkintown, PA 19046.

**F98021022:** Alliance invited for Telugu Brahmin girl, MA, age 32, 5'3", fair, beautiful with a pleasant nature from people settled in USA or India. Please send photo, biodata and horoscope if available to the address given below.

**M97090806**: Hindu parents invite alliance for their handsome engineer son 27 yrs., 5'10" from good family, educated, beautiful girls, 22-25 yrs, 5'6"-5'8". Please reply with biodata and photo to the address given below.

**M97110815:** Well-settled Telugu Speaking Brahmin Physician parents in U.S.A. seek alliance for their 5'11 1/2" smart, handsome son, M.B.A., from beautiful, tall, accomplished, talented professional girls between ages 25 and 29 with similar background in U.S.A./India/UK/Canada. Please respond with photo and bio-data to the address below.

**M98010823:** Correspondence invited from Brahmin girls with H1 visa/US Citizens/Green card holders getting citizenship shotly, for handsome Telugu Brahmin Doctor, 31, 5'6"/120 lb/excellent USMLE scores. Pl. respond with returnable photograph for early marriage.

**M9802832:** Sister invites correspondence for a fair and good looking brother - 29 yrs, 5'8", M.S. Comp(U.S.), Kapu, H-1, owns a consulting firm- from engineer/MCA/ or any professional brides, below 28 yrs. Please call (732) 605-0377.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: Serial number; Next digit: Number of times it appeared.**



# SEVEN THINGS ........

## SEVEN THINGS TELUGU MEN DO - A WOMAN'S VIEW

1. Always says 'I' and never 'WE'... lots of ego!
2. Don't listen...don't tell...don't communicate!
3. Gives orders like a boss...brags...takes you for granted!
4. Acts superior...puts you down...find faults all the time!
5. Gets angry for no reason...not considerate!
6. Never compliments...praises or sweet talks!
7. Does not know how to treat a woman!

## SEVEN THINGS WOMEN DO - A MAN'S VIEW

1. Sit tight as if there is no space...crumpled.
2. Nod their heads as if they are listening.
3. Tilt their heads when talking to get attention.
4. Fidget (move) continuousely the dress and jewelry.
5. Talk fast, tell everything, never introduce...even to strangers.
6. Raise voice at the end of sentence.
7. Let men finish their sentences.

## SEVEN THINGS A WOMAN SHOULD DO FOR SUCCESS

1. Be passionate...Love what you do! Never say you are doing it for money!
2. Love family...your great wealth!
3. Make the best of every day...everyday is special!
4. Go for yes... don't accept 'no' for an answer!
5. Make people feel important...celebrate, praise their excellence!
6. When you dream of a thing...wake up and do! greatest failure is not to try!
7. Talk and laugh when appropriate but always put up a happy face!

## BEWARE OF SEVEN THINGS WHEN YOU RETIRE

1. Become more senile...paranoid...skeptical.
2. Become instant pest in the house...rearrange.
3. Complain...complain...complain!
4. Not immaculate anymore...wear same clothes.
5. Suspicious... checkmoney... bills... receipts... everything!
6. Talk too much...incoherent...brag and shout.
7. No social life...no one wants to be around you!

**--P.S.RAO, Clarkstown, NY**

# MEL'S AUTO REPAIR

**(NORIN GAS STATION)**

*Affordable Prices, Quality Work & Guaranteed*

157 English Town Road, Old Bridge, NJ

**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl.
$29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0198

WE ACCEPT VISA/MC, AMEX, DISCOVER.

QUALITY WORK, AFFORDABLE PRICES & WARRANTY



Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

# SVR SECURITIES, INC.

**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**(800) 469-5592**

**Vaikunta Murty Gulivindala**
*President*

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

*Clearing Agent*
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197